శకున శాస్త్రము

13115

శ్రీ ర స్తు.

శ్రీ బ్రహ్మజ్ఞానభూతేశోద్భవము.

శకునశాస్త్రము

అను

(శిఖినరసింహాశతకము)

పూర్వకవి ప్రణీతము

ఇ త్యా ది

నే దు నూ రి గం గా ధ రం గా రి చే

విశేషాంశ తాత్పర్యసహితముగా వ్రాయబడెను.

ప బ్లి ష రు:

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీసత్యనారాయణబుక్ డిపో,

రాజమండ్రి.

వెల రు 0—8—0

రస్తు.

శ్రీ బ్రహ్మజ్ఞాశిఘూలేశేభ్యోనమః

శకునశాస్త్రము

అను

(శిఖినరసింహాశతకము)

పూర్వకవి ప్రణీతము.

ఇయ్యది

నేదునూరి గంగాధరంగారిచే

విశేషాంశ తాత్పర్యసహితముగా వ్రాయబడెను.

పబ్లిషరు:

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

రాజమండ్రి కందుల సూర్యారావు బ్రదర్సువారి

రామమోహన ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1936

వెల 0—8—0

విషయసూచిక.

విషయములు.	పేజి.	విషయములు.	పేజి.
దేవతాప్రార్థన	1	గరుత్మంతునిశకునము	70
శుభశకునములు	2	పాలపిట్టశకునము	72
అపశకునములు	3	కాకులశకునము	74
ప్రయాణదినములు	6	భారద్వాజపక్షిశకునము	78
చేష్టాశకునములు	9	సరస్వతిపులుగుశకునము	79
గౌళిపలుకులు	14	జాములదిశాఫలములు	80
వాక్యశకునములు	18	అవయవముల అదురుపాటు ఫలములు	81
రాహువుండువారముల గడియల వివరము	21	వైద్యవిషయశకునములు	83
నవగ్రహగౌళి	23	ప్రాణిప్రభృతిశకునములు	87
తుమ్ములశకునము	25	సర్వజనావశ్యకములు	93
తొండపాటుఫలము	28	అపశకునశాంతి	94
నలికీచుపాటుఫలము	30	సర్వలక్షణము	95
బల్లిజాతులు	32	గౌరీపంచాంగము	96
బల్లిజాతులకాలఫలములు	32	పగటిముహూర్తములు	97
వారములందేర్పడుకాలములు	33	రాత్రిముహూర్తములు	97
బల్లిపాటుతజ్జాతితత్కాల ఫలములు	35	తుమ్ములక్షణము	98
సర్పదర్శన శకునము	51	ప్రయాణదినములకు వారశూలలు	100
పిల్లిశకునము	57	కరిదినములు (కరినాళ్లు)	100
కుక్కలశకునము	60	రాహుకాలము	101
నక్కలశకునము	68	గుళికకాలము	101

పీఠిక.

ఆర్య వర్యులారా! పురాణములు, కావ్యములు, యక్షగానములు, ప్రబంధము, నవలలు, నాటకములు వలెనే శతకములు గూడ నాంధ్ర వాఙ్మయమునందు వ్యక్తిత్వముగల యొక విభాగముగనున్నవి. మన ప్రాచీనశతకములను యెల్లవారలల్లారుముద్దుగా నాదరించినట్లు పెక్కు నిదర్శనములు కనఁబడుచున్నవి. శతకములు పండితపామరులకుఁ బఠనార్హములై వివిధవిషయములను బోధించుచున్నవి. ఈశతకములందు 1 భక్తి, 2 శృంగార, 3 వేదాంత, 4 నీతి, 5 నిఘంటు, 6 వైరాగ్య, 7 శృంగారభక్తి, 8 శాస్త్రములను, భాగములుగలవు. ప్రతి శతకము నందును 100 గాని, 108 గాని పద్యములుండును. కాని, ఈ శతకము నందు 303 పద్యములున్నవి. కారణ మేమనఁగా శాస్త్ర సంబంధ మగుటచే విషయము నంతయు వ్రాయవలయునుగదా!

కవులు తమ తమ గ్రామములందు వెలసిన దైవమును, సంబోధనలు శతకములందుంచి వారికవిత్వమును సార్థకము జేసుకొనుచున్నారు. కావుననే యీకవి "శిఖనరసింహదేవుని" సంబోధించి యున్నాడు.

ఈ శతకమునకు నేను తాత్పర్యము వ్రాయనెంచి నాకు లభించిన ప్రతియందు తప్పులు కుప్పలుగా నుండుటవలన 1 శ్రీనివాస ముద్రాక్షరశాలయందు ముద్రించిన మిగుల ప్రాచీనప్రతియు, 2 వ॥ యెతిరాజు నాయుఁడుగారి శ్రీ గోపాల ముద్రాక్షరశాల యందు 1907 సం॥ ముద్రించిన ప్రతియు, 3 బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామి శాస్త్రులువారు 1922 సం॥ ముద్రించిన ప్రతియు, 4 వెస్టువార్డు అండు కంపెనివారు 1933సం॥ ముద్రించిన ప్రతియును, పరిశీలించి నాశక్త్యాను సారముగా సవరించి, తాత్పర్యమును వ్రాసియుంటిని. పాఠభేదము లుదహరించునపుడు పైనంబర్లు గల పుస్తకములకు బదులు వాటి ముందు వేసియున్న నంబర్లనే సూచించియున్నవాఁడను.

దీనిలో కొన్ని దేశీయపదములకు నిఘంటువులందు సైతము అర్థములు దొరకనందున నా విద్యాభివృద్ధికి పలువిధముల నన్ను

ప్రోత్సహించుచున్న మహారాజశ్రీ "చింతాదీక్షితులు" వారి సహా
గఁగా; వారు "మెఱవడిశబ్దము=పెండ్లి యూరేగింపు (కర్నూలువైపున
వాడుక పదము) లోగిరి, వెలిగిరి, ఇత్యాదిపదముల కర్థములును కవి
కర్నూలు ప్రాంతమువాఁడును" అని చెప్పియున్నారు.

మహారాజశ్రీ "బాలకవి" "డాక్టర్" పొన్నాడ గోపాలస్వామి
"హెచ్. యమ్. బి. వైద్య భూషణ" గారు చిన్నతనమున యీ
శతకమును కంఠతా చదివిన వారగుటవలన, నాయందు దయయుంచి
నాసందేహములను దీర్చియు, నే వ్రాసిన దానియందు గల లోపము
లను సవరించియు, కవిని గూర్చి మిగుల ప్రయత్నించి నా కీ క్రింది
విధముగా చెప్పియున్నారు. "శోణంగిపర్వం" అను గ్రామము
కన్నడ దేశమున నున్నది. ఆగ్రామ సమీపమున శోణంగి పర్వతము
పై శిఖనరసింహస్వామి కోవెలగలదు. దేవుని పేరు "శిఖనరసింహ
స్వామి" అని చెప్పియున్నారు. నాకు సహాయముచేసిన వారిరువురకు
నిందుమూలముగా నాకృతజ్ఞతావందనము లర్పించుచుంటిని.

ఈకవి నిగూర్చి వివరములేమియు లభించుట లేదు. తరుచుగా
దేశీయపదములు వాడియున్నాఁడు. లక్షణదోషములున్నవి. ఇందు
లోని కొన్నిపదము, మెఱవడిశబ్దము, లోగిరి, వెలిగిరి, పేరెంబిడ,
చిందను దర్శనధురీణ, రద్దిగ, దుడ్డు, పాళెములు, శ్వానఛత్రము,
మేజాల్ బెంచీల్, తీన్ తేర, కబ్బవులుగు=సరస్వతివులుగు, దీనినిబట్టి
చూడ 17 శతాబ్దమున కీవలివాఁడని తోచుచున్నది. అశ్వనీదేవత
లను స్తుతించేయుటచేత నీకవి వైద్యుఁడై నట్లు జ్యోతకమగుచున్నది.

దీనియందు శకునశాస్త్రమంతయును దాదాపుగా నున్నది.
పాఠకులకు జ్ఞాపకమునకు చాలా యుపయోగముగా నుండును. పాఠక
మహాశయు లిందలి భ్రమప్రమాదదోషములను మన్నింపప్రార్థితులు.

కొంతమూరు 18—2—36

సుజనవిధేయుఁడు
నేదునూరి గంగాధరం.

శ్రీ ర స్తు.

శ్రీ బ్రహ్మాబ్జాక్ష భూ తేశేభ్యోనమః.

శ్రీ మద్గురుబృందపాదార విందాభ్యాంప్రణతిః

శకున శాస్త్రము

శిఖి నర సింహ శ తక ము.

తాత్పర్యము

క. శ్రీయును, శుభమును, విభవము
నాయువు నారోగ్యమును, మ । హాయశమును మే
ధాయుక్త భాగ్యమును, సు
శ్రేయముఁ గృపసేయుమయ్య । శిఖినరసింహా. 1

క. వెలయఁగ సర్వదిగంతము
లలరున్, సామ్రాజ్యయుక్త । మైన యశశ్శ్రీ
లలనావర! కరుణామృత
చెలువము దయసేయు మాకు । శిఖినరసింహా. 2

తా. "ఓశిఖినరసింహా! సంపదలు, ఐశ్వర్యము, వైభవము, ఆయువు, ఆరోగ్యము, కీర్తి, మంచి యాలోచన, శుభమును దయసేయుము. నలుదిక్కులందు వ్యాపించిన నీకీర్తియును, నీకరుణామృతమును మాయందుంచి గొప్పతనమును కలుగజేసి రక్షింపుము" అని గ్రంథకర్త అహోబలగిరి యందుండు శిఖినరసింహస్వామిని ప్రార్థించుచు స్వామి పేరిటి శకున శాస్త్రమును శతకముగా రచియించెను.

క. సిరు లలరిన శకునములకు
నరయోజకు లైన యశ్వి । నీ దేవతలన్,
గురుతర భక్తి నుతింతును,
సిరి వర వరశుభము లొసఁగు । శిఖనరసింహా. 3

తా. ఐశ్వర్యములు కలుఁగు శకునములను, మనుష్యులకు సంభవింప జేయునట్టి అశ్వనీదేవతలను మిక్కిలి భక్తితో ప్రార్థించెదను. లక్ష్మీవల్లభా! ఓశిఖనరసింహస్వామీ! నాకు శుభములు గలుగఁజేయుము.

—: శుభ శకునములు :—

క. పంచమహా వాద్యంబులు,
మించిన భేరీధ్వనులును । † మెఱవడి శబ్దం
బంచిత శుభవాక్యము ‡ లీ
క్షించిన, శుభ శకునములగు । శిఖనరసింహా. 4

తా. ఓనరసింహా! ప్రయాణసమయమునందు, వీణ, మద్దెల, సన్నాయి, తప్పెట, తాళములు మొదలగు వాట్లవాయిద్యములు, భేరీధ్వనులు, బాకాధ్వనులు, మంచివాక్యములు వినుట శుభము గల్గించును.

క. ఫలములుఁ గాయలుఁ బువ్వులు,
వెలయాండ్రును గన్నెపడుచు । విప్రద్వయమున్
దెలుపన్నముఁ బాయసమును
జెలువగు శుభశకునము లగు । శిఖనరసింహా. 5

తా. ఓనరసింహస్వామీ! ప్రయాణసమయమునందు పండ్లు, కాయలు, పువ్వులు, వేశ్యలు, కన్నెపడుచులు, ఇద్దఱు బ్రాహ్మణులు,

† మెఱవడిశబ్దంబు=ఊరేగింపు. =అని కర్నూలుపై పునవాదుక. ‡ లాలించి, లాసించిన. పాఠాంతరము. కాని సరియగునవికావు.

తెల్లని యన్నము, పరమాన్నము, ఇవి యెదురగుట శుభము కల్గించును.

క. ఏనుఁగు గుఱ్ఱముఁ బీనుఁగు,
మానుగ బసవేశ్వరుండు । మఱిఁబాల్పెరుఁగుల్,
సేనయు † జ్వలించునగ్నియు,
శ్రీనాథా! శుభములగును । శిఖనరసింహా. 6

తా. ఓ లక్ష్మీపతీ! నరసింహస్వామీ! ఏనుఁగు, గుఱ్ఱము, శవము, ఆఁబోతు, పాలు, పెరుఁగు, సైన్యము, మండుచుండెడియగ్ని, ఇవి ప్రయాణము చేయునపుఁడెదురైన శుభము కల్గును.

క. నిండిన కడవలు రెండును,
మెండగు చేపలును గల్లు । మించిన కావ
ళ్ళండనె గాజుల సెట్టియుఁ
జెందును మఱిదోషములను । శిఖనరసింహా. 7

తా. ఓ నరసింహా! నిండుగా నీరుగల కడవలు రెండును, చేపలు (ముత్యములు) కల్లు కావళ్ళు, గాజుల సెట్టియు ప్రయాణము నం దెదురైనచో దోషములు పోఁగొట్టును.

—: అపశకునములు :—

క. పోవద్దన ‡ బోనేలన,
నే వచ్చెదనన్న నేడ । కేగెద వన్నన్
బోవం గని చెఱఁగొడసిన,
జీవములకు హాని యండ్రు । శిఖనరసింహా. 8

† గొప్పగు మంటయు పాఠాంతరము.

‡ బోనీ యన పాఠాంతరము. బో సేయన=భుజింపుమన; ఇదితత్సమశబ్దము. "భోంచేయన" అని మార్చినను సరిపోవును.

తా. ఓనరసింహా! ప్రయాణమై పోవువారిని 'పోవద్ద''ని చెప్పినను "ఎందుకు వెళ్లుట" అని చెప్పినను, "నేనును వచ్చెదన" న్నను, "ఎక్కడికి పోయెద" వన్నను, వెళ్ళుచుండఁగా బట్టచెంగు పట్టుకొనినను, అపశకునములు గావున, ప్రాణహాని గల్గును.

క. ముట్టైన యువతి విధవయు,
గట్టెల మోపధమకులులుఁ । గాకుల రొదయున్
వట్టి కలశములు బొగ్గులుఁ,
జెట్టం గలిగించు నండ్రు । శిఖనరసింహా. 9

తా. ఓ నరసింహా! ప్రయాణమగునపుఁడు, బహిష్టయయిన స్త్రీయు, విధవయు, పుల్లలమోపు, నీచజాతివారు, కాకులు కూయుట, వట్టికుండలు, బొగ్గులు, ఎదురైన కష్టములు గలుగును.

క. కుంటేలు నంబి తంబళ,
యందిరఁ జనుచుండు పాము । నఱిగొఱ మదియున్,
పందుల గుం పెదురైనను
చెందును బయనమున ముప్పు । శిఖనరసింహా. 10

తా. ఓనరసింహా! చెవులపిల్లియు, నంబికులస్థుఁడును, తంబళకులస్థుఁడు, దగ్గఱగా పోవునట్టి పాము, సందేహమయిన మనస్సు, పందుల గుంపు, ఎదురు పడినచో ప్రయాణములో ముప్పు వాటిల్లును.

క. కైనుండు గొడుగు కఱ్ఱయుఁ
బైనుండిన యుత్తరీయము । పాగా మైనన్
పైనంబు వేళ ధరఁబడ,
† నేనాకష్టంబు కలుగు । శిఖనరసింహా. 11

† నేన=బహు, అధికము. దేశీయపదము.

తా. ఓ నరసింహస్వామీ! చేతియందున్న గొడుగుగాని, కఱ్ఱ గాని, పైమీఁద వేసుకొన్న కండువా గాని, తలగుడ్డగాని, ప్రయాణ మగునపుడు క్రిందఁ బడినచో చాలా కష్టములు కలుగును.

క. సమసంఖ్య గాని ద్విజులును
సములగు శూద్రులును బోడి । సాతానులు జం
గములు కమసాలు లెందురు
చిమిడింతురు జీవములను । శిఖినరసింహా. 12

తా. ఓ శిఖినరసింహా! ప్రయాణమై పోవునప్పుడు బేసి సంఖ్య గల బ్రాహ్మణులు, సరిసంఖ్యగల శూద్రులు, బోడి సాతానులు, విశ్వ బ్రాహ్మణులు, జంగములు, ఎదురైనచో జీవములకు నష్టము కలుగును.

క. పెను పొగయు మొండి ముక్కిఁడి,
వినఁగొఱ గానట్టి కలఁత । † వేఁకటియురపుల్
పెనుగాలి ధూళియెడ నెడఁ,
జినుకులఁ బైనంబు తగదు । శిఖినరసింహా. 13

తా. ఓ శిఖినరసింహా! ప్రయాణమునకు పెద్దపొగ కనఁబడుట, మొండివాఁడు, ముక్కు లేనివాఁడు, ఎదురగుట, వినరాని పేచి, గర్భిణీ యార్తరవము, పెద్దగాలి, దుమ్ము, వానచినుకులు, ఎదురగుట అపశకునములు.

† వేఁకటి_దేశీయము.

క. † తలపట్టుఁ బెట్టు తలయును,
తలనూనెయు నెట్టిజడల । తలవిరితలయున్
‡ యిలఁగని పయినముఁ బోయిన
జెలువము నెడఁబాసి చనును । శిఖినరసింహా. 14

తా. ఓ నరసింహా! తలకు పట్టువేసుకొన్నవాఁడు, చమురు తలతో నున్నవాఁడు, ఎట్టిజడలు తలగలవాఁడు, విరబోసుకొన్న వెంట్రుకల తలవాఁడు, వీరలెదురైనచో ప్రయాణము బోయినవారికి గొప్పతనము తగ్గును.

—: ప్రయాణదినములు :—

క. విదియాం గారకమునఁ జని,
పదపడి నలచక్రవర్తి । బహు కష్టపడెన్,
మదమునఁ బోయిన జనులకుఁ
జిదిసిన దేహంబులగును । శిఖినరసింహా. 15

తా. ఓనరసింహస్వామీ! విదియ మంగళవారము నాఁడు నలచక్రవర్తి ప్రయాణము చేసి బహుకష్టములు పడెను. కనుక, మానవులట్టి దినంబులందు ప్రయాణము చేసినచో క్షీణింతురు.

విశే:— † ఇలపట్టుఁబెట్టుతల. ‡ తెలిసినపయనంబు పఠాంతరములు. 10, 12 పద్యములిటీవల కల్పించిన వని తోచుచున్నవి. పైనివ్రాసిన పద్యములలో 9ది ఆగాయిను 18 పద్యములవరకు మూడు ప్రతులలోను విశేషపద్యభేదములు గల్గియున్నవి. పూర్వప్రతులు రెంటిలోను 11 పద్యములేయున్నవి. క్రొత్తదానిలో 14 పద్యములున్నవి. ప్రాచీనప్రతులలోనివి.

క. వినుసూతక మగుసతి జె, † ల్లని జడల కొత్తకడవ ♦ విధవాసతియున్
బెనుగాలి ధూళియొదవెడ, జినుకుల పైనంబు తగదు ♦ శిఖినరసింహా. 9

క. బాపం డొక్కఁడు కట్టెల, మోపును ముక్కటియుమొండి ♦ మొనసినపాగ, సంతాపము జగడము గలిగిన, శ్రీపతి పైనంబు దగదు ♦ శిఖినరసింహ. 10

‡ యతిభంగము.

క. బలిచక్రవర్తి యంతటి,
బలుఁడే చెడిపోయెఁ దదియ † భార్గవునిదినం
బుల, మానవు లిలఁజెడరా,
చెలువులు పరదేశమునను శిఖనరసింహా. 16

తా. శిఖనరసింహస్వామీ! బలిచక్రవర్తి తదియ శుక్రవారము రోజున ప్రయాణము చేసి చెడిపోయెను. కావున మానవు లట్టిరోజున ప్రయాణము చేసినచో పాడగుదురు.

క. శ్రీరాముఁ డిడుమలంబడె,
వారక చవితియును భాను వారముఁగూడన్,
నేరక పయనంబై చని,
శ్రీరామా యితరు లెంత శిఖనరసింహా. 17

తా. శిఖనరసింహస్వామీ! చవితి ఆదివారము నాఁడు శ్రీరాముఁడు ప్రయాణము చేసి బహుకష్టములు పడెను. కనుక యట్టి దినంబులం దితరులు ప్రయాణము చేయరాదు.

క. పంచమి గురువారము మే
లెంచకఁ జని యర్జునుండు నిలఁగష్టపడెన్,
మంచిదిన మనుచుఁబోయినఁ
జెంచులలోఁ గలుతురవని శిఖనరసింహా. 18

తా. శిఖనరసింహస్వామీ! పంచమి గురువారమునాఁడు అర్జునుఁడు ప్రయాణము చేసి కష్టపడెను. కాబట్టి యట్టిదినము మంచిదని ప్రయాణము చేసినచో యడవులలో చెంచుల పాలగుదురు. కావున, ప్రయాణము చేయరాదు.

---

† భార్గవపైనంబుల పాఠాంతరము,

క. శనివారము షష్ఠినిఁ జని,
పని వడి రావణుఁడు సెడెను । బంధుసహితుఁడై,
మనుజులు చెడు టబ్బురమా,
చినయోబళగిరి విహార । శిఖరసింహా. 19

తా. చినయోబళగిరి యందు విహారించు యోగనరసింహా స్వామీ! షష్ఠిశనివారమునాఁడు రావణాసురుఁడు ప్రయాణము చేసి బంధుమిత్రాదులతో నశించెను. కనుక మనుజులట్టి దినమునందు ప్రయాణము చేసిన చెడుటబ్బురము కాదు. కావున మానవలయును.

క. ధర సప్తమిందు వారము,
దొరయన్ జని భార్గవుండు । దోర్బలశక్తిన్,
సిరిబోఁ నాడెను యితరుల
సిరులెన్నఁ దృణంబుగాదె । శిఖనరసింహా. 20

తా. ఓనరసింహాస్వామీ! పరశురాముఁడు సప్తమి సోమ వారము నాఁడు బయలుదేరి, బాహుబలమును సంపదను పోగొట్టు కొనెను. కావున, అట్టి దినంబున ప్రయాణము చేసిన మనుజులు చెడిపోవుదురు. కనుక ప్రయాణము మానవలయును.

క. అష్టమి గురువారంబునఁ
గష్టంబుల పాలఁబడిరి । గద పాంవుడలే,
నష్టంబగు పైనంబుల,
† శ్రేష్ఠంబని చనఁగరాదు । శిఖనరసింహా. 21

తా. ఓ నరసింహాస్వామీ! అష్టమి గురువారమునాడు పాండవులు బయలుదేరి బహుకష్టములకు పాల్పడిరి. కావున, అట్టి నష్టంబగు దినంబున మంచిదని ప్రయాణము చేయరాదు.

---

† 1 శ్రేష్టంబనరాదు జనులు. 2 శ్రేష్టంబనరాదు పనులు. అని మూలములం దున్నవి. అతిపముంజసముగాలేదు.

—: దూత లక్షణము (చేష్టాశకునములు.) :—

క. శ్రీకర శుభమశుభంబుల,
కేకొలఁదిని † ప్రశ్నలోక । మేపనులైనన్,
గైకొనెడు లక్షణంబులఁ
జేకొని చూడంగ వలయు । శిఖినరసింహా. 22

తా. ఓ నరసింహస్వామీ! ప్రశ్న లడుగుటకు వచ్చెడి పృచ్ఛకుల చేష్టల ననుసరించి శుభాశుభములు నిర్ణయించి చెప్పవచ్చును.

క. ‡ నేస్తముగ వచ్చి మనుజులు
మస్తకమును ముట్టిరేని । మానిత శుభమౌ
గస్తియగుం దలఁ గోకిన,
నిస్తుఁగుడి చెవిని ముట్ట । శిఖినరసింహా. 23

తా. ఓ నరసింహస్వామీ! ప్రశ్నమడుగుటకు వచ్చిన మనుష్యులు, శిరస్సును తాకినచో శుభమగును. తలఁగోకిన కీడగును. కుడిచెవి తాకినచో శుభమగును.

క. భ్రష్టమగు నెడమ చెవియును,
గష్టము మరణంబు రెండు । కర్ణములంట
♦ న్నష్టమెడమ కన్నంటఁగ,
శ్రేష్ఠము కుడికన్ను ముట్ట । శిఖినరసింహా. 24

తా. ఓ నరసింహస్వామీ! దూత ఎడమచెవి తాకినచో చెఱుపును, రెండు చెవులును తాఁకినచో కష్టము, మరణమును, ఎడమ,కన్ను స్పృశించిన మేలును కలుగును.

---

† పృచ్ఛకోత్త మేపనులైనన్=పాఠాంతరము.

‡ నిస్తుగ వచ్చుచు మనుజులు పాఠాంతరము.

♦ న్నష్టము నెడమక నంటఁగ పాఠాంతము.

క. నాసిక ముట్టిన వ్యాధియు
వాసిగ దిగ్విజయమగును । వామశ్వసనతన్
మోసము దాపలి మీసము
శ్రీసతి పతి మెడను శుభము । శిఖనరసింహా. 25

తా. ఓ లక్ష్మీనరసింహస్వామీ! దూత ముక్కు తాకినరోగమును, ఎడమమీసము ముట్టినచో దిగ్విజయమును కుడిమీసము ముట్టినచో మోసమును, మెడతాఁకిన శుభమును కలుగును.

క. గడ్డంబు కార్యహానియు
దొడ్డ ఫలంబురము నంట । దుదిఁగుడిచంటన్,
బడ్డన నామయమగు బహు
చెడ్డది గద యెడమ చంట । శిఖనరసింహా. 26

తా. ఓ నరసింహస్వామీ ! దూత గడ్డమును స్పృశించిన కార్యహానియు, ఱొమ్ము స్పృశించిన మేలును, కుడిచన్ను తాఁకిన శుభమును, ఎడమచన్ను తాఁకిన కీడును కలుగును.

క. కడు పంటిన సంతోషము
నడు మంటిన రోగమగును । నయమగు శుభమున్
కుడిచేతి కడను ముట్టినఁ
జెడుగగు † శేఫంబుముట్ట । శిఖనరసింహా. 27

తా. ఓ నరసింహస్వామీ! దూత కడుపుతాఁకిన సంతోషమును, నడుమునంటిన రోగమును, కుడిచేతిచివర నంటిన శుభమును, పురుషాంగమును తాఁకిన కీడును కలుగును.

---

1 పురుషము—పాఠాంతరము 2 జెడుశేఫము ముట్టనేని. పా॥

క. మేలగుఁ బుట్టము ముట్టిన
జాలగు కార్యంబు నెడమ । భుజముటుముట్టన్
చేలున మెటికలు విరిచిన,
శీలము చెడి కష్టపడును । శిఖి నరసింహా. 28

తా. ఓ నరసింహస్వామీ! దూత బట్టను ముట్టినచో మేలును, ఎడమభుజము ముట్టినచో కార్యహానియును, చేతి మెటికలు విరిచినచో గౌరవనష్టము కష్టములును కలుగును.

క. వెన్నను వలపలి హస్తము,
మున్నగ ముట్టంగఁ జుట్ట । ములు వత్తురయా,
తిన్నఁగ గాత్రము గోకినఁ
జిన్నెలఁ జెడుఁ గార్యమెల్ల । శిఖినరసింహా. 29

తా. ఓ నరసింహస్వామీ! దూత వీపును కుడిచేతితో తాఁకెనేని బంధువులువత్తురు. శరీరమును గోకినచో కార్యహాని యగును.

క. చరణములు బెనచి నిలిచిన
తరుగదు దుఃఖంబు నిలువ । దగదిలనుడమన్
† ధర వేరు పదముపైగాన్
స్థిరముగఁ గూర్చున్న మేలు । శిఖినరసింహా. 30

తా. ఓ నరసింహస్వామీ! దూత పాదములు పెనచుకొని నిలువబడినచో దుఃఖమును, భూమికి మడమ ఆనించి నిలుచున్నచో కీడును, పాదము తొడపైన వేసుకొని కూర్చున్నచో మేలునుకలుగును.

క. ఒక కాలనిలిచి యుండిన
నకటా పయనంబు గలుగు । నటుపుడకల్బ
ట్టుక విరిచినఁ జెడుకార్యము
చికురములం బట్టఁజెడును । శిఖినరసింహా. 31

‡ 1 విరవేరు. 2 విరవేర=పాఠాంతరములు.

తా. ఓ నరసింహస్వామీ! దూత ఒంటికాలిచేత నిలుచుండి యున్నచో ప్రయాణమును, పుల్లలు విరిచినయెడల కార్యహానియు, తల వెండ్రుకలు తాఁకినచో కీడును కలుగును.

క. † కోలన్ నేలన్ వ్రాసిన
‡ వాలాయముతోఁటి నార । వడఁకుచు నడుగన్
చాలా కష్టముఁ బడుదురు
శ్రీలోలా సకలవిధుల । శిఖనరసింహా. 32

తా. ఓ లక్ష్మీపతివైన నరసింహస్వామీ! దూత కఱ్ఱతో భూమిమీఁద గీచుచుగాని నారను వడకుచుగాని ప్రశ్నము నడిగినచో బహుకష్టములు కలుగును.

క. ఫలకుసుమ సుగంధంబులు
నలవడు వీడెంబుక్షారం । మాజ్యముదధియున్
నిలఁ బసులపంట్ల గనినను
చెలువుగఁ గల్యాణమందుర్ । శిఖనరసింహా. 33

తా. ఓ నరసింహస్వామీ! దూత పండ్లు, పువ్వులు, సువాసన వస్తువులు, తాంబూలము, ఉప్పు, నెయ్యి, పెరుగు, పాలు, పేడ, వీనిని చూచినయెడల శుభములు సిద్ధించును.

క. దగ్గుచు నుమియుచు నవ్వుచు
జగ్గుచు సంతోషమునను । జలమంటుచుదా
నగ్గలిక విడెముఁ జేయుచు
సిగ్గమరఁగ బహు శుభంబు । శిఖనరసింహా. 34

---

† కోలను నేలను రాచిన ‡ వాలాయము తోటి నోటి వడుకుచు నడుగన్. (వాలాయము తాటిత్రాడు వడుకుచు నడుగన్) అని పాఠాంతరము.

తా. ఓ నరసింహస్వామీ! దూత దగ్గుచుగాని ఉమ్మివేయుచుగాని, నవ్వుచుగాని, సంతసముగల్గిగాని, కీళ్లు తాకుచుగాని, తాంబూలము నములుచుగాని, ప్రశ్న వేసినచో మిక్కిలి మేలుగలుగును.

క. చూరున్ పెండెము వాసము
లారయ ‡ చెయ్యాది యడిగి । యాకులుజీరన్
నారయు జీరుచు నడిగిన
శ్రీరమణా శుభము దొలఁగు । శిఖనరసింహా. 35

తా. ఓ లక్ష్మీరమణా! నరసింహా! దూత, చూరు పెండెము, వాసము వీట్లపైని చేయి వేసిగాని, ఆకులు చీరుచుఁగాని, నారను, చీల్చుచుఁగాని ప్రశ్న వేసినచో అశుభము గలుగును.

క. భోజనముఁ జేసి వేడుక
రాజసమున శకున మడుగ । రంజిల్లునయా
తేజంబుగ గార్యములగు
శ్రీజయ యిపినిజము లగును । శిఖనరసింహా. 36

తా. ఓ నరసింహా! దూత భోజనముచేసి సంతోషముతో ఒయ్యారముగా శకున మడిగినయెడల కార్యములు సిద్ధించును.

క. చింతించిన జింత యగున్
గొంతున్ గూర్చున్న గీడు । గొణుగుచునడుగన్
పొంతల బహుశుభ కార్యము
చెంతన్ యపశకున మందు । శిఖనరసింహా. 37

తా. ఓనరసింహస్వామీ! దూత చింతతో అడిగిన చింతయగును. గొంతుకగూర్చుని యడిగిన కీడుగలుగును. గొణుగుచు నడిగిన త్వరలో శుభము కలుగును. దగ్గరకు వచ్చి యడిగిన అపశకునముకల్గును.

---

‡ చెయ్యాడి.

క. వచ్చిన దూత తనకు
దానచ్చుగ దావలను నిలిచి । యటు కూర్చుండన్
మెచ్చుగ వెలుపలి కరిగిన
జెచ్చెర కార్యంబు నట్టె । శిఖనరసింహా. 38

తా. ఓ నరసింహస్వామీ! దూత వచ్చి యెడమవైపుననిలిచి తరువాత కూర్చుండి కుడివైపునకు బోయినయెడల కార్యసిద్ధి యగును.

—: గౌళిపలుకు శకునము :—

క. తలచుక ప్రార్థన జేసిన
వలపలి దిశగౌళిపలుక । వలనగు శుభముల్,
ఇల పయినము కొఱగాదట
చెలువగు శుభకార్యమందు । శిఖనరసింహా. 39

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణసమయమున ప్రార్థనఁ జేయునపుడు బల్లి యెడమవైపున పలికినయెడల శుభముగలుగును. ప్రయాణము వ్యర్థము గాక శుభ కార్యమగును.

క. దాపలఁ బల్కిన సకలము
నాపద లగు, పయనములకు । నతిశుభమగున్
చూపరులకు దృష్టాంతము
శ్రీపతి పాదంబు లాన । శిఖనరసింహా. 40

తా. ఓ లక్ష్మీశా! నరసింహా! నీపదములాన బల్లి వట్టియుప్పుడు యెడమవైపు బల్కినచో ఆపదలు కలుగును. ప్రయాణసమయమునందట్లు పలికినచో మేలు గలుగును.

క. పురిఁజొచ్చి వచ్చునప్పుడు
నరయఁగ దావలను బల్క । నధికఫలంబౌ
వరశుభములు శీఘ్రంబులు
సిరి వరదా! నిజము లివ్వి । శిఖనరసింహా. 41

తా. ఓ లక్ష్మీశా! నరసింహస్వామీ! పురమును ప్రవేశించి వచ్చునపుడు ఎడమవైపున బల్లి పలికినచో శుభము లధికముగా గల్గును శుభకార్యములు వెంటనే సిద్ధించును.

క. కుడి దిక్కునఁ బలుక, కార్యం
బెడనెడ నాలస్యమగును, నెదురుగ బలుకన్
బడగొట్టి నటులఁ గార్యము
చెడు, వెనుకను బల్క శుభము శ్రీనరసింహా. 42

తా. ఓ నరసింహస్వామీ! పురి ప్రవేశించునపుడు బల్లి కుడి వైపునుండి పలికిన కార్య మాలస్యముగా నగును. ఎదురుగఁ బల్కినచో కార్యము చెడిపోవును. వెనుకనుండి పలికినచో శుభముకలుగును.

క. తోరణ గౌళియుఁ బలికిన
నారూఢిగ బంధుహిత ప్రియాంగనరాకల్
కోరిన కోరిక లబ్బును,
శ్రీరమణా నిశ్చయంబు శ్రీనరసింహా. 43

తా. ఓ నరసింహా! బల్లుల సమూహము పలికినచో బంధువులు, స్నేహితులు, ప్రియురాండ్రు వచ్చెదరు. కోరిన కోరికలు నెఱవేరును.

క. ధర పయనము నడువంగా,
వర దక్షిణగౌళి పలుక వరలును శుభముల్
నెరయోధుల పెండ్లిండ్లకు,
సిరు లలరఁగ బసిఁడివంట శ్రీనరసింహా. 44

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణమై పోవునపుడు దక్షిణముగా బల్లి పలికిన శుభములు గల్గును. పెండ్లిండ్లప్పుడు పలికిన ధన లాభము గల్గును.

క. ఎనిమిది దినముల కొక్కటి
యెనిమిది దిక్కులకు జాము । లెనిమిది ఫలముల్
వినుమొక్క దిక్కునకుగ
చిన యో బళగిరి విహార । శిఖనరసింహా. 45

తా. ఓ చినయోబళగిరియందు విహరించే నరసింహస్వామీ, ఎనిమిది దినములకు ఎనిమిది దిక్కులకు క్రమముగా యెనిమిది జాములకు వేర్వేర క్రమముగా ఫలములు చెప్పుచున్నాడను.

క. భయమును, జింతయు హానియు,
క్షయమును లాభంబు ధనము । సంపద శుభమున్
నయముగ నెనిమిది జాముల
† జయమిందురిని గౌళిఫలము । శిఖనరసింహా. 46

తా. ఓ నరసింహా! క్రమముగా 8 జాములందు తూర్పుదిక్కునందు భయము, చింత, హానిక్షయము, లాభము, ధనము, సంపద, శుభము, బల్లి పలికిన గల్గును.

క. రోదనము రణము భుక్తియు,
జూదము వస్త్రంబు ధనము । శుభమును జయమున్
పాదుకొను నగ్నిమూలను
శ్రీదయితా నిత్యశుభము । శిఖనరసింహా. 47

తా. ఆగ్నేయదిక్కునందు రోదనము, యుద్ధము, భుక్తి, జూదము వస్త్రము, ధనము, శుభము, జయము కలుగును.

క. చుట్టము లాభము గ్రోధము
బెట్టును మరణంబుచింత । విందులు శుభమున్
గట్టిగ దక్షిణమరయుగ
చిట్టా బలగిరి విహార । శిఖనరసింహా. 48

† యతిభంగము అయినది.

తా. దక్షిణదిశయందు చుట్టములు, లాభము, కోపము, మరణము చింత, విందులు, శుభములు, కలుగును.

క. మరణము సంతోషము శుభ
మరిభయ మశుభంబు హాని । యర్థము సిరులున్
ధర నెనిమిది జాములకును
స్థిరముగ నైరృతి ఫలంబు । శిఖినరసింహా. 49

తా. నైరృతి దిశయందు మరణము, సంతోషము, శుభము, శత్రుభయము, అశుభము హాని, ధనము, సంపద కలుగును.

క. ధనమును జుట్టము లాభము
విను మరణము శుభము చేటు । విత్తము సిరులున్
గనుఁగొన బడమటి గాలికి
చినయోబళగిరి విహార । శిఖినరసింహా. 50

తా. పడమటి దిశయందు ధనము, చుట్టములు, లాభము, మరణము శుభము, కీడు, ధనము, సంపద కలుగును.

క. మేలును లాభము ధనమును
శ్రీలును వాహనము శుభము । స్థిరమును జయమున్
వాలాయము వాయవ్యము
శ్రీలోలా జాముగాళి । శిఖినరసింహా. 51

తా. వాయవ్యదిశయందు:— మేలు, లాభము, ధనము, సంపద, వాహనము, శుభము, స్థిరము, జయము, కలుగును.

క. చావును లాభము శుభమును,
భావము మేల్వార్త సుఖము । భయమును జయమున్
యేవేళవున ధనపతిపై
శ్రీ వెలయుఁగ జాముగాళి । శిఖినరసింహా. 52

తా. ఉత్తరదిశయందు:-మరణము, లాభము, శుభము, భావము, మంచివార్త, సుఖము, భయము, జయము కల్గును.

క. గండము చిచ్చుసుఖము జయ
మండనె పెండ్లిండ్లు లాభ । మతివలచేటున్
ఖండిత మీశాన్యంబున,
† చెండును యేదోషమైన । శిఖనరసింహా. 53

తా. ఈశాన్యదిశయందు:-గండము, అగ్నిభయము, సుఖము, జయము, వివాహము, లాభము, స్త్రీహాని, దోషహరణము కల్గును.

—: వాక్య శకునము :—

క. ఒకపలుకు దనకువమ్మగు
వికటంబగు సంధి రెండు । విను జగడము, మూ
డకటా నాలుగుజగడము
సిక పల్గా సుమ్మియైదు । శిఖనరసింహా. 54

తా. ఓ నరసింహస్వామీ! ఒకటి అను పదము వినిన చేటు. రెండు అనుపదము వినిన సంధి చెడును. మూడు అను పదము వినిన కలహము. నాలుగు అను పదము వినిన జగడము. ఐదు అనుపదము వినిన పెద్దకలహమును సంభవించును.

క. ఆరైతే శ్రేయస్కర
మేరీతిని జగడమేడు । మెనిమిది మరణం
బారము ధన శుభఫలమగు
శ్రీరమణా! తొమ్మిదిఁట । శిఖనరసింహా. 55

† 1 చెండును మాదోషములను. 2 చెండును యేదోషమైన అని పాఠాంతరము.

తా. ఓ నరసింహస్వామీ! ఆఱు అను పదము విన్న శ్రేయస్కరము ఏడు అను పదము వినిన జగడము, ఎనిమిది అను పదము విన్న మరణము తొమ్మిది అను పదము విన్న ధనలాభము శుభము కలుగును.

క. పది సంపద, బహు గెలుపగు
పదునొక్కట, చావునిజము । పది రెండై తే
పదమూడు పలుకులై తే
చెదరును తా నున్నస్థలము । శిఖనరసింహా. 56

తా. ఓ నరసింహస్వామీ! పది యను పదము విన్న సంపద, పదకొండు అను పదము వినిన గెలుపు, పన్నెండు అను పదము వినిన చావు. పదమూఁడు అను పదము వినిన స్థానభ్రష్టతయు గల్గును.

క. మును పాండు రాజతనయులు
నను వగు రాజ్యంబు విడిచి । యడవికి జని
రొయ్యన బద మూఁడగు పలుకులఁ
జిన యోబళగిరి విహార । శిఖరసింహా. 57

తా. చినయోబళగిరియందు విహరించే యో నరసింహస్వామీ! పదమూఁడను పదము వినుటవలన పాండవులు పురిని విడిచి యడవికి బోయిరి.

క. పదినాల్గు మేలుఁ బది హే
న్వదలక సీతాంగనయును । పడి చెఱబోయెన్
† పదు నాఱిట హనుమంతుఁడు
చెదరక నయ్యబ్ధిదాఁటె । శిఖనరసింహా. 58

తా. ఓ నరసింహస్వామీ! పదునాల్గు అను పదము విన్న మేలు, పదిహేనను పదము వినుటచేత సీతాదేవి చెఱఁబోయెను. పదహారను పదము వినుటచేత హనుమంతుఁడు సముద్రమును దాటెను.

---

† పదహారు వాయుసూనుఁడు పాఠాంతరము.

క. శ్రీరాముఁడు సీతాశుభ
మారూఢిగ విని పదేడు । నట దండెత్తెన్,
వారధి గట్టను శుభముగ,
శ్రీరమణ దశాష్టకమున । శిఖినరసింహా. 59

తా. ఓ నరసింహస్వామీ! పదియేడను పదము విని శ్రీరామచంద్రుఁడు సీతా వృత్తాంతమును యెఱింగెను. పదునెనిమిదను పదము విని వారధి గట్టెను.

క. నవదశకంబున రాముఁడు
జవమున రావణుని గెల్చె । సమరజయుండై
భువి త్రిపురంబుల గెలిచెను
శివుఁడిరువది పలుకులాదవ । శిఖినరసింహా. 60

తా. ఓ నరసింహస్వామీ! పందొమ్మిదను పదము విని శ్రీరాముఁడు రావణుని జయించెను. ఇరువదను పదము విని శివుఁడు త్రిపురాసులరుల జయించెను.

క. ధర గౌళి తుమ్ము శకునము
నరయ నవగ్రహములందు । నగు నిజఫలముల్
ధరగౌళి ముష్టివ్రాఁతలు
చెరి సగమగుఁగొంత నిజము । శిఖినరసింహా. 61

తా. ఓ నరసింహస్వామీ! తుమ్ము శకునము, గౌళిశకునము, మున్నగునవి సగము ఫలించును. సగము ఫలించవు.

—: రాహువు వారము లందు దిక్కులందు గడియలవివరము :—

క. భానుని వారము రాహువు,
నానగ రాత్రియునుఁ బవలు । నరువదిఘడియల్
పూనుకొనియుండు ముదమున,
శ్రీనాథా దక్షిణమున । శిఖనరసింహా. 62

తా. ఓ నరసింహస్వామీ! ఆదివారమునాఁడు రాత్రింబవళ్లు 60 గడియలు రాహువు దక్షిణదిక్కునం దుండును.

క. ఇందుని వాసర మఱువది
యుఁదొక మంగళుని వార । మటు ముప్పదియున్
పొందుగఁ దొంబది గడియలు
చెందును నైరృతిని రాహు । శిఖనరసింహా. 63

తా. ఓ నరసింహస్వామీ! సోమవారము 60 గడియలు, మంగళ వారము పగలు 30 గడియలు మొత్తము 90 గడియలు, రాహువు నైరృతి దిశయందుండును.

క. మంగళుని రాత్రి ముప్పది
ముఁగల బుధవారమందు । మునునిరువది గూ
డంగను నేబది వరుణుని
చెంగట రాహువు వసించు । శిఖనరసింహా. 64

తా. ఓ నరసింహస్వామీ! మంగళవారము నాఁడు రాత్రి 30 గడియలు, బుధవారమునాటి పగలు 20 గడియలు మొత్తము 50 గడియలు రాహువు పడమటి దిశయందుండును.

క. పోరినిలిచిన నలువదియును
వరసౌమ్యుని వారమందు । వాయవ్యమునన్
‡ గురువారము భృగువిరువది
§ సిరివరదా యుత్తరమున । శిఖనరసింహా. 55

‡ గురువారంబు సెనబది § సిరిమగఁడా పాఠాంతరము

తా. ఓ నరసింహస్వామీ! బుధవారమున మిగిలిన 40 గడియలును రాహువు వాయువ్యదిశయం దుండును. గురువారమునాఁడు 60 గడియలును, శుక్రవారమునాఁడు 20 గడియలు మొత్తము 80 గడియలు రాహువు ఉత్తరదిశయం దుండును.

క. అల భార్గవువారంబున
నలుబది స్థిరవారమందు । నట ముప్పదియున్
గలసిన డెబ్బది గడియలు
చెలువుగ నీశాన్యమందు । శిఖినరసింహా 66

తా. ఓ నరసింహస్వామీ! శుక్రవారములో మిగత 40 గడియలు శనివారమునాఁడు 30 గడియలు మొత్తము 70 గడియలు రాహువు ఈశాన్యదిశయం దుండును.

క. శనివారము ముప్పదియును
ఘనరాహువు తూర్పునందు । కడువడి జనియ
య్యె నలునిపై, నిలువక
దక్షిణమున దగుఁ దొంటిపగిది । శిఖినరసింహా. 67

తా. ఓ నరసింహస్వామీ! శనివారమున మిగత 30 గడియలు రాహువు తూర్పు దిశనుండును. తరువాత వెంటనే ఆగ్నేయ దిశకుఁ బోయి అచట నిలువక వెంటనే దక్షిణమునకు పోవును (అప్రదక్షిణముగా తిరుగుచుండును).

క. ఇన గురు దినముల మఱితూ
ర్పునదక్షిణమున కవీందు । లోలి, పడమరన్,
‡ విను కుజు నుత్తమున్ గది
సిన బుధశనులందు రాహు । శిఖినరసింహా, 68

‡ గణభంగము.

తా. ఓ నరసింహస్వామీ! రాహువు ఆది, గురు, వారములందు తూర్పు దిక్కునందును, శుక్ర, సోమవారములందు దక్షిణ దిక్కునందును, మంగళవారమునందు పడమర దిశయందును, బుధ శనివారములందు ఉత్తరదిశ యందును, ఉండును.

—: న వ గ్ర హ గా ళి :—

క. మానవుల తుమ్ముగాళియు.
భానునిపై బల్కెనేని । బహులంపట తా
బూనిన పని కానేరదు,
శ్రీనాథా నిశ్చయంబు । శిఖనరసింహా. 69

తా. ఓ నరసింహస్వామీ! సూర్యునిమీఁద తుమ్మినను, గాళి పల్కినను, తలంచిన పని కానేరదు, బహుకష్టములు కలుగును.

క. చుట్టములు వత్తు రెవ్వడుఁ
బట్టిన కార్యంబు జయము । బహు శుభమమరున్
గట్టిగఁ జంద్రుని ఫలమిది
చిట్టా బళగిరి విహార । శిఖనరసింహా. 70

తా. ఓ నరసింహస్వామీ! చంద్రునిపై తుమ్మినను, గాళి పలికినను, బంధువులరాకయు, కార్యజయము గల్గును.

క. భూపుత్రునిపై బల్కిన
నాపదలకు మూలముగుచు । కలుగుట జాడ్యం
చేపట్టున కలహంబగు
జేపట్టదు ఫలమొకింత । శిఖనరసింహా. 71

తా. ఓ నరసింహస్వామీ! అంగారకునిపై పల్కినను, తుమ్మినను ఆపదలు, కలహము కలుగును.

క. వర సౌమ్యునిపై బల్కిన
నరులకు శుభ ఫలము లెందు । నయముగ వెలయున్
సరిలేని సౌఖ్య మమరును,
సిరి వరదా శుభము లిలను । శిఖినరసింహా. 72

తా. ఓ నరసింహస్వామీ! బుధునిమీఁద పల్కినను, తుమ్మినను శుభప్రదము సకల సౌఖ్యములు గల్గును.

క. సురగురుపైఁ బలికినచో
నిరతము ధనధాన్య వస్త్ర । నిచయము కలుగున్
ధరణీశుల మన్ననలగు
సిరి వరదా సౌఖ్యమెసఁగ । శిఖినరసింహా. 73

తా. ఓ నరసింహస్వామీ! బృహస్పతి మీఁద పల్కినను తుమ్మినను ధనధాన్య వస్త్రలాభము రాజసన్మానము గల్గును.

క. మృష్టాన్నంబును ద్రవ్యము,
నిష్టంబగు ఫలము సౌఖ్య । మెప్పుడు గలుగున్
పుష్టంబుగ శుక్రునిపై,
సృష్టీశా శుభకరంబు । శిఖినరసింహా. 74

తా. ఓ నరసింహస్వామీ! శుక్రునిపై బల్కినను, తుమ్మినను, మృష్టాన్నలాభమును సౌఖ్యమును సిద్ధించును.

క. శనిపై బల్కిన దుమ్మిన
ఘనమగు రోగంబుఁ జింత । కష్టము లెపుడున్
బెనఁగొని వడిఁ బీడించును,
చినతోబళగిరి విహార । శిఖినరసింహా. 75

తా. ఓ నరసింహస్వామీ! శనిపైఁ బల్కినను తుమ్మినను విచారము రోగములు పట్టిపీడించును.

క. మరణము చోరభయంబును,
ధరణీశుల చేత బాధ । తరుగని రోగం
బరయఁగ నగ్నిభయంబును,
సిరివరదా రాహుఫలము । శిఖనరసింహా. 76

తా. ఓ లక్ష్మీశా! నరసింహస్వామీ! రాహువుపై పల్కినను తుమ్మినను మరణము, చోరభయము, రాజబాధ, రోగము, అగ్నిభయము కలుగును.

క. కేతువు ఫలమిదె భూమికి
నేతీరున దప్పిగ్రామ । మిలనెడబాయున్
భూతలము దిరిగి వెతఁబడు
సీతాపతి సాక్షిగాను । శిఖనరసింహా. 77

తా. ఓ నరసింహస్వామీ! కేతువుపై బల్కినను తుమ్మినను ఏవిధముగానైన గ్రామము విడిచి దేశమంతయు తిరిగి కష్టపడును. ఇది శ్రీరామచంద్రుని సాక్షిగాసుమా!

—: తుమ్ముల శకునము :—

క. రెండుగఁ దుమ్మిన సఫలము,
ఖండితముగ దుమ్మిచీఁద । గా మరణమగున్,
మొండుగఁదుమ్ముచు నడచిన,
జెండును దోషములు నరుల । శిఖనరసింహా. 78

తా. ఓ నరసింహస్వామీ! రెండు తుమ్ములు తుమ్మిన కార్యజయమును, తుమ్మి చీదిన మరణమును, నడుచుచు తుమ్మిన దోషహరణమును కలుగును.

క. తుమ్ముచుఁ దగ్గుచు నడిచిన,
నెమ్మది శయనించి యుమియ । నిజమగు బహురో,
గమ్ములఁ బాయని జడిగా
జిమ్మను తుమ్ముల ఫలంబు । శిఖనరసింహా. 79

తా. ఓ నరసింహస్వామీ! తుమ్ముచు, దగ్గుచు, నడచినను, పరుండ ఉమ్మివేసినను, అనేక వ్యాధులు సంప్రాప్త మగును.

క. లేచిన మొసలిం జూచిన
‡ జూచిన బంగారు ఫలము । సుదతుల నటనల్
జూచిన వీడ్యముఁజేసిన
శ్రీచతురా తుమ్ము ఫలము । శిఖనరసింహా. 80

తా. ఓ నరసింహస్వామీ! మొసలిని, బాంగారును, పండ్లను, స్త్రీ నాట్యమును, చూచినను, తాంబూలము వేసికొన్నను, తుమ్మువలని దోషము హరించును.

క. ఇలఁ గోకినఁగడకేగినఁ
దలఁ గోకినఁ జింతసేయ । దడఁబడ జీదన్
బలుకష్టము తుమ్మిన తఱి
శిలలై నం గష్టపడును । శిఖనరసింహా. 81

తా. ఓ నరసింహస్వామీ! తుమ్ముచు భూమి గోకినను, అవతలకుఁ బోయినను, తలఁగోకికొన్నను, చింతగానున్న, తడబడినను, చీదినను, రాళ్లకైనను కష్టమువచ్చును.

క. లేచిన శుభమగుఁ దుమ్ముచుఁ
గూర్చుండిన నీళ్లకడను । గొణుగుచు నుండన్
నాచుక జగడముఁ జేసిన
శ్రీచతురా! కార్యహాని । శిఖనరసింహా. 82

‡ దాచిన బంగారు ఫలము । తరుణులనటనల్

తా. ఓనరసింహస్వామీ! లేచుచు తుమ్మిన శుభము. కూర్చుండి గాని, నీటి దగ్గఱనుండిగాని, గొణుగుచుఁగాని, కలహించుచుగాని, తుమ్మినచో కార్యహాని గల్గును.

క. ఇనుమును వెండియు ముట్టిన
గనుఁగొనఁజెడుఁ గార్యమెల్లఁ । గంచును తామ్రి
మ్మును జయము తుమ్ముచును పై
చ్చిన నది నంటక శుభంబు । శిఖనరసింహా. 83

తా. ఓ నరసింహస్వామీ! ఇనుమును, వెండిని తాఁకినను చూచి నను కార్యము చెడిపోవును. కంచును, రాగిని తాఁకినను చూచిన జయముకల్గును. తుమ్మిన పిమ్మట పై వానిని తాకిన శుభము గల్గును.

క. పసిబాల శిశువు లంజెయు,
వసగల బాలింతతుమ్మ । బంగారు సుమీ,
వెస మాలకుంటి † తుతమైన
సిన బహు కార్యసిద్ధి । శిఖనరసింహా. 84

తా. ఓ నరసింహస్వామీ! పసిబాల, శిశువు, భోగముది, బాలెంత రాలు, వీరు తుమ్మినచో మంచిది. నీచజాతివాఁడు, కుంటివాఁడు, వీరలు తుమ్మిన కార్యసిద్ధి కలుగును.

క. తోత్తును గర్భిణి గొడ్డును
ముత్తైదువు విధవ గుడ్డి । ముండల, తుమ్ముల్
గుత్తగ మరణాంతము, నీ
చిత్తము దయసేయుమయ్య । శిఖనరసింహా. 85

తా. ఓ నరసింహస్వామీ! ధానిస, గర్భిణిస్త్రీ, గొడ్రాలు, ముత్తై దువు, విధవ, గుడ్డిముండలు, వీరి తుమ్ములు మరణము కలుగజేయును.

† తుతమైన, వినుమీ అనిపాఠాంతరము గణము తప్పినది, తుతిము—తుమ్ము

క. చాకిత, గాండ్లది, చిప్పెది
మూఁకది నెఱుకలది, మొండి ముక్కిడి వారల్
యేకడఁ దుమ్మిన, దుఃఖమె,
చేకూడదు ఫలమొకింత శిఖినరసింహా. 86

తా. ఓ నరసింహా! చాకలస్త్రీ, గాండ్లస్త్రీ, కుట్రిపుస్త్రీ, మూగస్త్రీ ఎఱుకలస్త్రీ, మొండిస్త్రీ, ముక్కిడిస్త్రీ, మున్నగువారు తుమ్మినచో, దుఃఖముగల్గి ఫలనాశన మగును.

క. నాలుగు పదముల జీవము
లాలోచన లప్పుడుఁబయన మానెడఁదుమ్మున్
వాలాయము మరణాంతము,
శ్రీలోలాశ్రితప్రహ్లాదు శిఖినరసింహా. 87

తా. ఓ నరసింహస్వామీ! నాలుగు కాళ్ళజంతువులు, ఏదైన ఆలోచించునప్పుడుగాని ప్రయాణమైపోవునపుడుగాని తుమ్మినచో మరణము కలుగును.

—:† తొండపాటు ఫలము:—

క. ముక్కున వ్యాధినివారణ,
మక్కర మృష్టాన్నభుక్తి యగువక్షముపై
నెక్కిన నెడభూషణములు,
చిక్కును మఱి భుజములందు శిఖినరసింహా. 88

తా. ఓనరసింహస్వామీ! తొండ ముక్కుమీఁద పడినయెడల రోగము కుదురును. వక్షముమీఁద పడిన మృష్టాన్న భోజనము. భుజములపై ప్రాకిన భూషణాలంకార ప్రాప్తిగల్గును.

† కొన్నిప్రతులలో ఈభాగమునకుముందే బల్లిపాటుగలదు,

క. శిరమున భయమగు, లక్ష్మీ
కరమగు వలనొసలిమీఁదఁ, గడుభూషణముల్,
నిరు చెవులఁ గంట దుఃఖము,
సిరి వరదా! తొండ పాటు శిఖనరసింహా. 89

తా. ఓలక్ష్మీశా! నరసింహస్వామీ! తొండ శిరస్సుమీఁద పడిన భయము, కుడినొసలిమీఁద పడిన లక్ష్మీప్రదము, రెండు చెవుల మీఁద పడిన దుఃఖము కలుగును.

క. చేతుల ‡ నాప్తుల కాపద,
నాతుల చుట్టముల దర్శ నము కడుపుపయిన్,
ఖ్యాతిగఁ బిరుదుల పైఁబడ,
సీతాపతి లాభమందుఁ శిఖనరసింహా. 90

తా. ఓసీతాపతీ! నరసింహస్వామీ! తొండ చేతులమీఁదపడిన మిత్రులకాపదయు, కడుపుమీదపడిన స్త్రీలను చుట్టములను జూచుటయు, పిరుదులపైఁబడిన లాభముగల్గును.

క. తొడలను కాళ్ళను రోగం,
బెడమ కడన్ దేహమందు నెపుడు ధనంబున్,
కుడిపార్శ్వము ధనహానియు,
$ చెడుగులగును ముఖమునందు సిఖనరసింహా. 91

తా. ఓనరసింహస్వామీ! తొండ తొడమీఁదనుగాని కాళ్ళమీఁదనుగాని పడిన రోగమును, దేహమునం దెడమవైపున పడిన ధనమును, దేహమునందు కుడివైపున పడిన ధన హానియును, ముఖమునందు పడిన చెడుగులును కలుగును.

---

‡ ఆవులకాపద:- వేఱ్ప్రతిలోగలదు.

$ 1 చెడివచ్చును. 2 చెడుగలుగును. అని పాఠాంతరములు.

క. † పాదముల సందులాభము,
మేదిని కుడి పాదమైన । మేలగు ధనముల్,
ఆది భయ మెడమ పదమున,
‡ శ్రీదయితా! పిదపశుభము । శిఖనరసింహా. 92

తా. ఓశ్రీవల్లభా! నరసింహస్వామీ! తొండ పాదముల మధ్య యందు పడిన లాభము, కుడిపాదమునందు పడిన ధనలాభము. ఎడమ పాదమునందు పడిన మొదలు భయమును తరువాత శుభమునుగల్గును,

క. • పై కెగబ్రాకిన శుభమగు,
చేకొని క్రిందికిని దిగిన । చేటగు నపుడున్
దాఁకిన చుట్టిన మేలగు,
శ్రీకరమగు తొండపాటు । శిఖనరసింహా. 93

తా. ఓ నరసింహస్వామీ! తొండ దేహముమీఁది కెగబ్రాకినచో శుభమును, పైనుండి క్రిందికి దిగినచో కీడును, తాఁకినను చుట్టినను మేలును, కలుగును.

—: * నలికిచుపాటు ఫలము :—

క. నలికనుల పామనంగను,
నలికిరియు ననంగ మఱియు । నలికిచనఁగా,
నిలనుండు రక్తపుచ్ఛిక,
దెలఁగున్ నలుమూల లలరి । శిఖనరసింహా. 94

తా. ఓ నరసింహస్వామీ! నలికనులపాము, నలికిరి, నలికీచు, రక్తపుచ్ఛిక, ఈపేళ్లు నలికండ్లపామునకు చెప్పబడెను.

విశే:- † పాదము సందున లాభము. ‡ శ్రీదయితా తొండపాటు. అని పాఠాంతరములు.

• ఈపద్యము 2 ప్రతులలోలేదు.

* నలికిచు పాటుఫలము ప్రాతప్రతులు రెంటిలోను లేదు.

క. పొక్కిలికి దిగువఁ బ్రాకిన,
నెక్కినఁ జుట్టినను పడిన । నేఫలమైనన్
నొక్కవచింపఁ బ్రయాణము,
చిక్కదు నలికిరి ఫలంబు । శిఖినరసింహా. 95

తా. ఓ నరసింహస్వామీ! నలికండ్లపాము బొడ్డునకు క్రిందిభాగమునందు ప్రాకినను, ఎక్కినను, చుట్టినను, పడినను, ప్రయాణము జరుగదు.*

క. పొక్కిలికిఁ బైన ముందటి
ప్రక్కన నెచ్చోటదిగిన । ప్రాకిన జయమౌ,
నెక్కినఁ దాఁకిన నాకిన,
చిక్కులుగలవండ్రు బుధులు । శిఖినరసింహా. 96

తా. ఓ నరసింహస్వామీ! నలికీచు, బొడ్డునకు పైన ముందరి ప్రక్కను, ఎచ్చటనైనను దిగినను ప్రాకినను జయమగును. ఎక్కినను, తాఁకినను, నాకినను, చిక్కులుకలుగును.

క. వీపు పయిఁబడిన భాగ్యముఁ,
మూఁపు పయింబడినచో స్వ । పురమునువీడుట
కాపురము చెడును ఱెక్కల
శ్రీపతి నలికీచు పడిన । శిఖినరసింహా. 97

తా. ఓ లక్ష్మీనరసింహస్వామీ! నలికీచు, వీపుమీఁదఁబడిన భాగ్యము, మూఁపుపైఁబడిన తనగ్రామమువిడిచి పరగ్రామముచేరుటయు, ఱెక్కల మీఁదపడిన కాపురము చెడుటయు, కలుగును.

*(ఈఫలము తెగ్రంథమునందు కనబడుటలేదు)

—:† బల్లిజాతులు:—

క. బల్లుల జాతులు తెలియఁగ
తెల్లని యది బ్రాహ్మజాతి । తిరమగునెఱుపౌ
బల్లి యిలరాచజాతిగఁ
జెల్లగఁదగు ధరణియందు । శిఖనరసింహా. 98

క. కోమటి గుంపుల బల్లికిఁ
జామన చాయయగు శూద్ర । జాతికినలుపౌ
కామించి ఫలముఁ జెప్పఁగ,
శ్రీమానిని హృద్విహార । శిఖనరసింహా. 99

తా. ఓ లక్ష్మీనరసింహస్వామీ! బ్రాహ్మణజాతి బల్లి తెల్లగాను, క్షత్రియజాతి బల్లి యెఱ్ఱగాను, వైశ్యజాతి బల్లి చామనచాయగాను, శూద్రజాతి బల్లి నల్లగాను ఉండును.

—:‡ బల్లిజాతులు కాలఫలములు:—

క. గురు శుక్ర సోమవారము,
లరయఁగ మఱిసత్వకాల । మగుచుండుధరన్
పరగఁగ బాపన బల్లికి,
చిరుదోబళగిరి విహార । శిఖనరసింహా. 100

తా. ఓ చిరుదోబళగిరియందు విహరించే నరసింహస్వామీ! బ్రాహ్మణజాతి బల్లికి గురు, శుక్ర, సోమ, వారములందు, సాత్విక కాలములు, శుభకరము.

† ఇది రెండు ప్రతులలో లేదు.

‡ ఇది రెండు ప్రతులలో లేదు.

క. భూజరవి వాసరంబులు,
రాజస కాలంబుగాల్లి । రాజాతికివిన్,
దేజము శుభమని పెద్దల
చేఁజెప్పఁగఁ బడునుభువిని । శిఖనరసింహా. 101

తా. ఓ నరసింహస్వామీ! క్షత్రియజాతి బల్లికి, ఆది, మంగళ వారములు రాజసకాలములు, శుభకరము.

క. పోలఁన్ కోమటి బల్లికి,
కాలము రాజసము తెలియఁ । గా బుధవారం
బేలీలనగును, ధారుణి,
శ్రీలోల కరాళవదన । శిఖనరసింహా. 102

తా. ఓ శ్రీలోలా! నరసింహస్వామీ! వైశ్యజాతి బల్లికి బుధవారము రాజసకాలము శుభకరము.

క. నాలుగవజాతి బల్లికి,
కాలము తామసము నరయఁ । గను, శని దినమా
వాలాయము శుభకరమగు
శ్రీలోలా! నిశ్చయంబు । శిఖనరసింహా. 103

తా. ఓ లక్ష్మీనరసింహా! శూద్రజాతి బల్లికి శనివారము తామస కాలము శుభప్రదము.

—: వారములందేర్పడు కాలములు :—

క. ఉదయాదిగఁ బదిగడియలు,
పదపడి సాత్వికము నవల । పది రజసౌ ము
ప్పది వఱకు తామసంబగుఁ
జెదరక సతతంబుఁ దెలియు । శిఖనరసింహా. 104

తా. ఓ నరసింహస్వామీ! సూర్యోదయము లగాయితు 10 గడియలవఱకు సాత్వికకాలము, 11 గడియలు లగాయితు 20 గడియలవఱకు రాజసకాలము, 21 గడియలు లగాయితు 30 గడియలవఱకు తామసకాలము, అగును.

క. ఆది నిశినైదుగడియలు
పాదుకొనన్ సాత్వికంబు । పదివరకును నిం
పాదిగ సాత్వికకాలము
శ్రీదయితా! చెలఁగుచుండు । శిఖినరసింహా. 105

తా. ఓ లక్ష్మీనాథా! నరసింహస్వామీ! రాత్రి 1 గడియలగాయితు 5 గడియలవఱకు పాదుకొని ఆపైని 10 గడియలవరకు అనఁగా 15 గడియలవరకు సాత్విక కాలము.

క. పదియేను మొదలుగా, ని
ర్వది వఱకును తామసంబు । పదపడి, యటు ని
ర్వదిమైదు రాజసంబగు,
చెదరున్ సత్వంబు తుదికి । శిఖినరసింహా. 106

తా. ఓ నరసింహస్వామీ! సాత్విక కాలముగా 15 గడియలు పోను 16 గడియల లగాయితు 20 గడియలవఱకు తామసకాలము. 21 గడియలు మొదలు 25 గడియలవఱకు రాజసకాలము. మిగిలిన కాలము సాత్వికములోచేరును.

క. ఆయాజాతుల గౌళుల
కాయా వారములు కాల । మగునేని, నిజం
బా యా ఫలములఁ దప్పక,
జేయు నిలన్ బల్లిపాటు । శిఖినరసింహా. 107

తా. ఓనరసింహస్వామీ! ఆయాజాతుల బల్లులకు, ఆయావారములు, తగినకాలము లయినచో తప్పకుండా, ఆయా ఫలములుగల్గును.

—: బల్లిపాటు తజ్జాతి తత్కాల ఫలములు :—

108 పద్యము లగాయితు 116వ పద్యములవరకు ఒకటి రెండు నాల్గు ప్రతులలో లేవు

క. తనజాతి బల్లియైనన్,
తనకెక్కువయైన బల్లి । తనకగు కాలం
బున తనపైబడ శుభమగు,
చినయోబళగిరి విహార । శిఖనరసింహా. 108

తా. ఓనరసింహస్వామీ! తనజాతిబల్లిగాని, తనకంటె యెక్కువజాతి బల్లిగాని, తనకుతగిన కాలమునందు తనమీఁదఁబడినచో శుభమగును.

క. రమణులకు నెడమ వైపు, ను
త్తమములు రోమములులేని । తావునమఱి య
శ్రీమను కుడివైపు పురుషుల
చెమరక పడెనేని శుభము । శిఖనరసింహా. 109

తా. ఓ నరసింహస్వామీ ! బల్లిపాటు స్త్రీలకు యెడమవైపు సందును, రోమములులేని తావునందును శుభము. పురుషులకు కుడి వైపున శుభము.

క. కీడగును మీఁద పడి దిగఁ
గీడున్ మేలగును కాని । క్రియవెల్లనగుః
చూడఁగ పడి యెక్కినచో
క్ష్వేడ గళార్చిత పదాబ్జ । శిఖనరసింహా. 110

తా. సింహనాదమును బొబ్బరించు కంఠముగల ఓ నరసింహస్వామీ! బల్లి మీఁదపడి క్రిందకు దిగినచో కీడగును. మీఁదపడి పై కెక్కినచో కీడుగల్గి పిదప మేలును, కార్యసిద్ధియు గలుగును.

క. ఆఱు నెల లగును భానుని
వారమునఁ బడిన సోము । వారమునబడన్
తీరుగ తొమ్మిదిగడియలు (దినములు)
శ్రీరమణా ! బల్లి ఫలము । శిఖినరసింహా. 111

తా. ఓ శ్రీరమణా! నరసింహస్వామీ! బల్లి ఆదివారము నందు పడినచో ఆఱు మాసములలోను, సోమవారమునందు పడినచో తొమ్మిది (గడియలు) దినములలోను తత్ఫలములు జరుగును.

క. ధారుణి సుతు వారంబున,
నారయ నాదిననందె । నగుఫల చిన్నెల్
మీఁటి బుధవారమునఁబడఁ
జేరు న్మాసద్వయంబు । శిఖినరసింహా. 112

తా. ఓ నరసింహస్వామీ! బల్లి పాటు మంగళవారమున జరిగినచో ఆదినమందును, బుధవారమున జరిగినచో రెండు మాసముల లోను తత్ఫలము కలుగును.

క. గురువార మొక్క నెలకును,
పరగఁగ భృగువారమందు । పక్షమునకగున్,
ధర శని యందొక యేడగు,
స్థిరగౌళి ఫలంబుఁ దెలియ । శిఖినరసింహా. 113

తా. ఓ నరసింహస్వామీ! బల్లిపాటు గురువారమున జరిగినచో ఒకమాసమునకును, శుక్రవారమున జరిగినచో పదిహేను రోజులకును, శనివారమున జరిగినచో ఒకసంవత్సరమునకును. తత్ఫలములుకలుగును.

క. జుట్టుకొనఁబడిన మరణము,
పట్టుగఁ బదునాల్గునెలల । వరకు న్మెఱిక,
న్నొట్టగవలెఁ దాలిమితోఁ,
జెట్టా బళగిరి విహార । శిఖినరసింహా. 114

తా. అహోబలగిరియందు విహరించే యో నరసింహస్వామీ! జుట్టు కొనయందు బల్లిపడిన 14 నెలలలో మరణము గల్గును.

క. ఏవేళ బల్లి పడునో,
యావెంటనె జలకమాడి । యడలక శుచివై,
కోవెలకుం జని దైవము,
సేవించినఁ దొలఁగుఁ గీడు । శిఖనరసింహా. 115

తా. ఓ నరసింహస్వామీ! బల్లి తనమీఁద నెప్పుడు పడునో; అప్పుడే స్నానముచేసి శుచియై దేవాలయమునకుఁ బోయి దేవుని సేవించినయెడల బల్లిపాటువలనఁ గల్గు కీడు పరిహారమగును.

క. పరిణయ ముపనయనంబులు,
జరుగని పసివారిపైన । సరిబల్లిపడన్,
గురికొని తల్లికిఁ దండ్రికి,
స్థిరముగ నాఫలము లబ్బు । శిఖనరసింహా.

తా. పెండ్లికాని కన్నెలమీఁదను, వడుగుగాని బాలురమీఁదను, బల్లిపడినచో ఆఫలములు వారి తల్లిదండ్రులకు సిద్ధించును.

విశేషాంశములు ఇక్కడనుండి 1 2, 4 ప్రతులలోను పద్యాలారంభించబడినవి.

క. నడినెత్తిన రోగము కుడి,
పెడతల భ్రాతలకుహాని । పెడతల నడుమన్,
బడగొళిపాటు తమ్ములు,
చెడిపోవుట సత్యమండ్రు । శిఖనరసింహా. 117

తా. ఓ నరసింహస్వామీ! బల్లి నడినెత్తియందు పడినచో రోగము, కుడిపెడతలయందు పడినచో సోదరులకు కీడు, పెడతల నడుమఁబడినచో తమ్ములు చెడిపోవుట కలుగును.

క. తన మేనమామ గండము,
విను, తలఁ బడ ముందలయును । విత్తమగీడున్,
కొన వెండ్రుకలను మరణము,
చినయోబళగిరి విహార । శిఖనరశింహా. 118

తా. అహోబలగిరియందు విహరించే; యోనరసింహస్వామీ! బల్లి, తలమీఁదఁబడిన మేనమామకు గండము, తలకు ముందు భాగమున అనగా మాడపట్టున బడినచో ధనహాని, వెండ్రుకల కొనయందు మరణము, కలుగును.

క. నొసలంబడ వాసింగను,
పసగల బంధువులరాక । బహుశుభమగు, రా
జ, సభల మన్ననయగు, వా
§ సి, సుమీ! యీగౌళిపాటు । శిఖనరసింహా. 119

తా. ఓ నరసింహస్వామీ! బల్లి నొసలుమీఁదఁ బడిన గొప్ప కలుగును. మంచిబంధువులు వత్తురు. రాజసభలయందు మర్యాద జరుగును.

క. వలపలి గండస్థలమున,
లలనల కపజయము, పురుషు । లకు శుభమగు; దా
పలి గండస్థలమునఁ బడ
చెలులకును శుభంబటండ్రు । శిఖనరసింహా. 120

తా. ఓ నరసింహస్వామీ! బల్లి, స్త్రీలకు కుడిచెక్కిళ్ళయందుఁ బడిన అపజయము, పురుషులకైనచో శుభకరము. ఎడమచెక్కిలియందు స్త్రీలకు పడినశుభము కలుగును (పురుషులకుకీడు)

§ సిసుమీ యీగపులిపాటు అని యొక ప్రతిలోనున్నది.

క. † తల ముసుకుపైనఁ బడమే
ల్గలుఁగదు, పురుషులకు ‡ సతికి । గండముతలఁచన్
బలుకీడు గంటుపైఁబడ,
చెలియకు శాసికములబ్బు । శిఖినరసింహా. 121

తా. ఓ నరసింహస్వామీ! బల్లి మగవారలకు తలపైనవేసుకొన్న ముసుగు మీఁదఁబడినచో మేలుగలుగదు. ఆడువారికి గండము కలుగును. స్త్రీలకు కీలుగంటి మడిమీఁదబడినచో శుభకలుగును.

క. కుడికంటనబ్బుఁ బీడయు
కడునబ్బును సంపదలును । కడు మే లెడమున్
కడునబ్బు రోగమబ్బును,
చెడువ్యాధియు నాసికమున । శిఖినరసింహా. 122

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కుడికంటిమీఁదబడినచో పీడకలుగును. ఎడమకంటిమీఁదబడినచో సంపదకలుగును. ముక్కుమీఁద బడినచో రోగము కలుగును.

క. కనబ్రహ్మ రంధ్రమునకును,
వెనుకను లక్ష్మీకరంబు । వివరింపఁగము,
చ్చనగుంట బల్లి పడినను,
చెనకును తమ్ములకుకీడు । శిఖినరసింహా. 123

తా. ఓ నరసింహస్వామీ! బల్లి బ్రహ్మరంధ్రమునకు వెనుక భాగమునఁబడిన యెడల లక్ష్మీకరంబు. ముచ్చిలిగుంటలో పడినచో తమ్ములకు కీడు కలుగును.

† తలమునకు పయిపడ ‡ సతికిగంధము. పాఠాంతరములు.

క. భువి బ్రహ్మరంధ్రమున, మృ
త్యువు, పాపటలోన తల్లి । తోఁబుట్టునకున్
దవులును బలుకష్టంబులు
శివ దేవార్చిత పదాబ్జ । శిఖినరసింహా. 124

తా. ఈశ్వరునిచే పూజింపఁబడే పదాబ్జములుగల; ఓనరసింహ స్వామీ! బల్లి బ్రహ్మరంధ్రమునందు పడినచో మృత్యువు. పాపట యందుపడినయెడల తల్లితోఁబుట్టువులకు చిక్కులుకీడును కలఁగును.

క. పరికంప హానియౌ ముం
గురులను జుట్టుపయిన్‌బడిన । గురుకష్టంబౌ
వరునకు గండముజడపై,
చిరతరయశ గౌళిపాటు । శిఖినరసింహా. 125

తా. ఓ చిరతరయశముగల నరసింహస్వామీ! బల్లి. స్త్రీలకుముం గురుపైనఁగాని. జుట్టుమీఁదగాని పడినచో అధికకష్టములు. జడ యందుపడినచో మగనికి గండము కలుగును.

క. కొనముక్కునఁ బీడయగున్,
జనహానియు నడుమశుభము । జనుపురుషులకున్
ధనమొనయు నొసటసతికిన్,
† జినయో బళగిరివిహార । శిఖినరసింహా 126

తా. ఆహోబలగిరియందు విహరించే యోనరసింహస్వామీ! బల్లి ముక్కుకొనయందు పడినయెడలహాని, ముక్కుయొక్క మధ్యభాగము నందు పడినచోకీడు. స్త్రీలకు నొసటియందు పడినయెడల ధనలాభము కలుగును.

† 1 జిన దాపలితల శుభంబు, 2 జనతాఫలితంబు పాఠాంతరము,

క. కుడి కంటను గుడిచెవిపై,
కడులాభం బెడమదిక్కు । కంటను చెవిపైఁ
బడహాని యెడమ చెంపను
చెడు పురుషుఁడు స్త్రీకిమేలు । శిఖినరసింహా. 127

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కుడికంటి యందును కుడిచెవి యందును పడిన లాభము. ఎడమకంటియందును ఎడమచెవియందును పడిన హాని, కలుగును. పురుషులకు యెడమ చెంపయందు పడిన కీడు, లకు యెడ చెంపయందు పడిన మేలుకలుగును.

క. చెంపయుఁ గనుబొమవలపల,
సంపద, దాపలను కీడు, । నరికనుబొమలా
లింప సభాపతి కృప ర,
క్షింపును కనుబొమలనడుమ । శిఖినరసింహా. 128

తా. ఓ నరసింహస్వామీ! బల్లి చెంపయందుగాని కనుబొమల కుడియందుగాని పడినచో సంపద. కనుబొమ్మల యెడమవైపునఁ బడినచో కీడు. కనుబొమల నడుమపడినయెడల పై అధికారుల దయకలుగును.

క. మీసలు సవ్యమునొప్పదు,
వాసిగ నపసవ్యమందు । వనరుగఁబడినన్
మీసముల నడుమఁబడినను
చేసును ధనలాభమెందు । శిఖినరసింహా. 129

తా. ఓ నరసింహస్వామీ! బల్లి ఎడమమీసము మీఁదగాని, కుడిమీసముమీఁదగాని, రెండు మీసముల మధ్యభాగమందుగాని పడినయెడల ధనలాభము కలుగును.

క. తేజము పై పెదవినిమఱి,
భోజన మమృతంబునొసఁగు । భువివాతెరపై
రాజభయంబగు గడ్డము
శ్రీజయ నిశ్చయఫలంబు । శిఖినరసింహా. 130

తా. ఓ నరసింహస్వామీ! బల్లి పై పెదవియందుపడినచో తేజము. గడ్డమునందు పడినచో రాజభయము, కలుగును.

క. నాలుక పై బడినను వి
† ద్యాలాభము, పండ్లపైన । నగుభూనష్టం,
బాలాగ ‡ కురులచెఱఁబడు,
క్ష్వేళధరానల్ప తల్ప । శిఖినరసింహా. 131

తా. క్ష్వేళధరావిషమునుధరించిన, నల్పతల్ప=పాము పాన్పుగా గల, ఓ నరసింహస్వామీ! బల్లి, నాలుకపైఁబడినచో విద్యాలాభము. పండ్లమీద బడినయెడల భూనష్టము. వెండ్రుకలయందు పడినచో కారాగృహ ప్రాప్తికలుగును.

క. చెక్కుటఁ గుడిదెసభోగము,
చిక్కుదురట వ్యాధినెడమ । చెక్కుట, భాగ్యం
బెక్కువ గొంతున, మెడపైఁ,
జిక్కును సంతానఫలము । శిఖినరసింహా. 132

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కుడిచెక్కిలియందు బడినయెడల భోగము ఎడమచెక్కిలియందు పడినచో రోగము, గొంతుమీఁద పడినచో భాగ్యము. మెడపైని పడినయెడల సంతానముకలుగును.

† విశేషాంశము=ఈపద్యము, 1, 2, 4, ప్రతులలోను లేదు. ‡ వెండ్రుకలందు పడినచో మరణమని 114 పద్యములో వచ్చినది.

క. అందలము లెడమమెడపై,
సందిడి శత్రుక్షయంబు, । సవ్యపుకంఠం,
బందెడమ భుజమురోగము,
చెందును కుడిభుజముజయము । శిఖనరసింహా. 133

తా. ఓ శిఖనరసింహస్వామీ! బల్లి మెడపైని యెడమవైపున బడిన వల్లకినెక్కును. సందిట పడునెడల శత్రుక్షయము. కంఠమునకు యెడమవైపు పడినచో, రోగము. యెడమభుజమునందు పడినచో రోగము, కుడిభుజమునందు పడిన జయముకలుగును.

క. గొంతెముకపైన భయమగు,
† వింతఁగ చంకవయిబడిన । ప్రేతభయంబౌ,
పంతముగ వెన్నవయిఁబడ
చింతింపఁగ శత్రుభయము । శిఖనరసింహా. 134

తా. ఓ నరసింహస్వామీ! బల్లి గొంతెముకపై బడినచో భయము. చంకపైఁబడినచో ప్రేతభయమగును. వెన్నుపైఁబడిన యెడల శత్రుభయము.

క. వళులందునఁ దోఁబుట్టుల,
కలసట, నవసవ్యబాహు । వటస్త్రీభోగం
బులు, ఱొమ్మునదుమఁ బీడయు,
చెలువుగ నుఱమునను శుభము శిఖనరసింహా. 135

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కడుపుమీఁదగల ముడుతలందు పడినచో తోఁబుట్టువులకు కష్టము. ఎడమ బాహువునందు బడిన స్త్రీసంభోగము. ఱొమ్మునకునదుమ పడినచో పీడ. ఱొమ్మునపడిన శుభముకలుగును.

---

† ఈ పద్యము 1, 2, 4, ప్రతులలోను లేదు.

క. దాపలిచంటను సంతతి,
యేపునఁ గుడిచంటబట్ట । ‡ లెప్పుడుగలుగున్
కాపురము భాగ్యమబ్బును,
శ్రీపతి చనుమొనలయందు । శిఖినరసింహా. 136

తా. ఓ లక్ష్మీనరసింహాస్వామీ! బల్లి ఎడమ స్తనమునందు పడిన యెడల సంతానము. కుడి స్తనమునందు పడినయెడల వస్త్రలాభము. చనుమొనలందు పడిన భాగ్యప్రాప్తి కలుగును.

క. వెన్నముకఁ పిశాచభయం,
§ బెన్నఁగఁగటి వస్త్రలాభ । మెంతయుకలుగున్,
పన్నఁగఁ బ్రిక ముఁనబడినను,
చెన్నగు హయలాభమంద్రు । శిఖినరసింహా. 137

తా. ఓ నరసింహాస్వామీ! బల్లి వెన్నముకయందు పడినచో పిశాచభయము. కటిస్థలమునందు పడినచో వస్త్రలాభము. మూపుర మందుపడినచో అశ్వలాభము కలుగును.

క. పొట్టపయిబడిన భాగ్యము,
పుట్టును కడుకష్టమెపుడు । పొక్కిటఁబడినన్,
గట్టిగసిరి,బో; కడుపున,
చిట్టా బళగిరివిహార । శిఖినరసింహా. 138

తా. ఓ అహోబళగిరియందు విహారించే నరసింహాస్వామీ! బల్లి పొట్టమీఁదఁబడినచో భాగ్యము. పొక్కిలియందు పడినచో కష్టము కడుపుమీఁదఁబడినచో సంపదకలుగును.

---

‡ విశేషాంశము లప్పుడు అనియున్నది కావున యతి భంగము కలుగుటచే సవరించితిని.

§ ఈపద్యము రెండు, నాలుగు ప్రతులలోను లేదు.

క. మోచేతిపయిన, లోపల,
మోచనఁ దుఃఖంబు,కుడిని । యుక్తంబెడమున్,
మోచేతిపయిన లోపల,
శ్రీచతురా! యెడమకడను· । శిఖినరసింహా. 139

తా. ఓ నరసింహస్వామీ! బల్లి, కుడి, ఎడమ మోచేతుల పై భాగములందు పడినచో ఆలోచనయు, లోపలభాగములందుపడినచో దుఃఖమును కలుగును.

క. సిరులెడమ మూరచెయిపయి,
నరుదుగ కుడిమూరచేత । నష్టము, మణిక
ట్లిరుగడ మీఁచెయిదాపల,
సిరులలరును లాభ మెపుడు । శిఖినరసింహా. 140

తా. ఓ నరసింహస్వామీ! బల్లి, ఎడమచేతి మూరమీఁద పడినచో నష్టము. రెండుచేతుల మణికట్లయందు పడినచో సంపద. మీఁజేతికి ఎడమవైపునందు పడినచో భాగ్యము కలుగును.

క. వలపలమీఁచెయి పయిఁబడ,
నలరుఁ శత్రుక్షయంబు, । నరిచేతశుభం,
బులు, కరతలమునఁ బడఁగా,
చెలువులు బలుసిరులు గలుగు । శిఖినరసింహా. 141

తా. ఓ నరసింహస్వామీ! బల్లి, కుడిమీఁజేతిపయిఁ బడినచో శత్రుహరణము. కుడి అరచేతియందు పడిన శుభము. కరతలమున బడినచో సంపదలు.

క. ఎడమయరచేత నిడుములు,
కడుఁగష్టము వ్రేళ్లమీఁద; । గడులాభమగున్,
† కుడివ్రేళ్ళనడుమ, గోళ్లనఁ,
చిడిముడి కడిగోళ్ళఁబడిన । శిఖినరసింహా. 142

† కుడివేళ్ళమీఁద కీర్తియు, చిటికెనపైబడినహాని 1 శి...., ఒక్క ప్రాతప్రతిలో నిట్లు రెంపంక్తులున్నవి. కడపంక్తిలో ప్రాసతప్పినది.

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; ఎడమయరచేతఁబడినకష్టములు. వ్రేళ్ళమీఁద పడినచో అధిక కష్టములు. కుడివ్రేళ్ళయొక్క నడుమ భాగమందు యెడమచేతి గోళ్ళయందు లాభము. కుడిచేతిగోళ్ళయందు చిక్కులు కలుగును.

క. బరిసెముకలఁ గుడినడుమున,
ధరఁదన తోఁ బుట్టులన్న । దమ్ములకీడున్,
బరిప్రక్కఁ దల్లితండ్రికిఁ,
జిరగండము లవి తలంప । శిఖినరసింహా. 143

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; ప్రక్కటెముకలందును. నడుమునకు కుడివైపునందును పడినచో, అన్నదమ్ములకుచెరుపు. ప్రక్కభాగమునందు పడినచో తలిదండ్రులకు గండము కలుగును.

క. ప్రక్కలిరుగడల భోజన,
మక్కట స్త్రీభోగమబ్బు । నటుగర్భమునన్,
మక్కువ నడిమధ్యంబునఁ,
జిక్కనఁ గార్యంబుసేయు । శిఖినరసింహా. 144

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; రెండు ప్రక్కలందును పడిన యెడల స్త్రీభోగము. నడుముమధ్యమునందు పడినయెడల కార్యసిద్ధి, కలుగును.

క. పిఱుఁదు నపసవ్యమున సుఖ
మరయఁగ, వలపిఱుఁదమీఁద । యటలింగముపై
సిరులుల్లుసిల్లు, బీజము
చొరుచును మరణాంతమగును । శిఖినరసింహా. 145

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; కుడిపిఱుఁదయందు పడినచో సుఖము. § ఎడమపిఱుఁదమీఁదను లింగముమీఁదను పడిచో సంపదలు. బీజమునందు పడినచో కీడుమరణము కలుఁగును.

క. ఆసనమున మే, ల్కుడితొడ
నీసున మగబిడ్డ సచ్చు । నెంతయు పిఱుఁదన్
‡ వాసియులో తోడ లుభయము
$ జేసును సంతానఫలము । శిఖినరసింహా. 146

తా. ఓ నరసింహస్వామీ! బల్లి ఆసమయమునందు పడినయెడల మేలు, కుడితొడయందుపడిన పుత్రనష్టము. పిఱుఁదయందు వాసియు, లోతొడయందు పడిన భయము సంతానఫలము కలుగును.

క. తొడవెనుకను విషభయమగు
తొడముందట భోగసుఖము । దొరకొను, మఱిలో,
తొడపయిఁ బరసతి గమనము,
చెడుఁగేమియులేదు తలఁప । శిఖినరసింహా. 147

తా. ఓ నరశింహస్వామీ! బల్లి తొడవెనుకభాగమున పడినచో విషభయము. తొడముఁదుభాగమునఁ బడినచో భోగసుఖముఁ. లోతొడపైఁ బడినచో పరస్త్రీగమనము కలుగును.

క. బలనాశము గజ్జలలో,
వలఁదగ దాంపత్యహాని । పౌరుషముకొనన్,
వెలయుఙ్ గాళీపతనము
చెలఁగుననుచుఁ దెలియవలయు । శిఖినరసింహా. 148

---

§ విశేషాంశము=ఎడమపిఱుఁదు లింగములమీఁద దారిద్ర్యమని జ్యోతిషగ్రంథాంతరముగలవు.

‡ విశేషాంశములు = వాసరములు దొరులభయముం, అని ప్రాతప్రతులలో రెంటిలోనున్నది. $ జేసును లాభంబటంద్రు. ?... అని క్రొత్తప్రతిలోనున్నది.

తా. ఓ నరసింహస్వామీ! బల్లి బీజములక్రిందఁ బడినచో దొంగ తనము. బీజములపయిని బడినచోస్వదేశత్యాగము. మోకాలియందు వాహనలాభము కలుగును.

సూచన 147, 148, 149 పద్యములు రెండు నాలుగు ప్రతులలోను లేవు.

క. మోకాళ్ళఁగీడు, వలపల
నై కొనుశుభ, మెడమవట్టి । కాళ్ళను నెడమన్
చీకాకు, పఱుచు, వలపలఁ
జేకొన సౌఖ్యంబులొసఁగు । శిఖినరసింహా. 140

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కుడిమోకాలియందు పడినచో కీడు, ఎడమమోకాలియందు పడినచో మేలు, ఎడమకాలియందు పడిన కష్టము. కుడికాలియందుపడిన శుభము కలుగును.

క. పిక్కకుడిమేలు, నడుమను,
నొక్కడ నశుభంబు, మడిమ । లొప్పగు రెట్టల్,
పెక్కభయంబులు నభయము,
చిక్కను మీఁగాళ్ళజయము । శిఖినరసింహా. 151

తా. ఓ నరసింహస్వామీ! బల్లి కుడిపిక్కయందు పడిన శుభము.ఎడమపిక్కయందు భయము. రెండుమడమలందు పడినమంచిది, రెట్టలయందు పడిన భయము, రెండుమీఁగాళ్ళయందు పడిన జయము.

క. లోగిరిగ నెడమఁ గష్టము,
బాగున వెలిగిరిగ నడుమ । బంధముకుడికిన్,
రోగము, లోగిరిగయు బహు,
శ్రీ కలుగును వెలిగిరిగను । శిఖినరసింహా. 152

తా. ఓ నరసింహస్వామీ! బల్లి పాదమునకు లోభాగమున ఎడమవైపుబడినచో కష్టమును, వెలుపలిభాగమున మధ్యనుపడినచో కష్టమగును. లోభాగమున కుడివైపునపడినచో రోగమగును. వెలుపలి భాగమున, కుడివైపు పడినచో ధనముకలుగును.

క. కుడిపదము వ్రేళ్ళధనమగుఁ,
గడుపీడయు గోళ్ళమీఁద, । కలహముఁ, నడుమన్,
బడగోళ్ళను యావ్రేళ్ళను
చెడిపోయిన ధనము వచ్చు । శిఖినరసింహా. 153

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; కుడికాలివ్రేళ్ళయందు పడిన ధనలాభము. ఆగోళ్ళమీఁదబడిన కలహము, ఆగోళ్ళకు నడుమ భాగమునందు పడినయెడల నష్టమైపోయిన ధనముతిరిగి లభించును.

క. పదమడుగున పైనంబగుఁ
బదిలంపు ధనంబునెడమ । పదమడుగుననో,
పదములఁబైనము లాభముఁ
జెదరకఁ దనుజూచుశుభము । శిఖినరసింహా. 154

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; అరకాలియందు పడిన ప్రయాణము. ఎడమ అరికాలున ధనము. పాదములందు పడిన మిక్కిలి లాభము కలుగును.

క. సోకిన భయమగు బల్లియు,
ప్రాకటముగ నెదురుఁజూడ । భాగ్యము లొసఁగున్,
చేకొను శుభ మశుభంబులు,
శ్రీకరమగు గౌళిఫలము । శిఖినరసింహా. 155

తా. ఓనరసింహస్వామీ! బల్లి తాఁకిన యెడల భయము. ఎదురుగా చూచినచో భాగ్యము.

క. పాదపు సంధులరోగము,
† పాదుకొనన్ మడిమవెనుకఁ । బడుచెఱసాలన్
మోదము చెడురోగంబులు,
శ్రీదయితా! బల్లిపాటు । శిఖినరసింహా. 156

† ఈ పద్యము రెండు నాలుగు ప్రతులలోను లేదు.

తా. ఓ నరసింహస్వామీ! బల్లి పాదములయొక్క సంధియందు రోగము. మడిమలకు వెనుక భాగమందు పడిన కారాగారప్రాప్తి. రోమములందు పడినయెడల సంతోషహాని కలుగును.

క. తలనుండి దిగిన హానియు,
నిలపదముల నుండిపైకి । నెక్కినజయమా,
తలగాళ్లిదిగిన శుభమును,
చెలువుగ బైకెక్క శుభము । శిఖనరసింహా. 157

తా. ఓ నరసింహస్వామీ! బల్లి; తలనుండి క్రిందికి దిగినచో హాని, పాదములనుండి పైకెక్కినచో, జయము. తలనుండి దిగినయెడలగాని తలనుండియే పైకెక్కినగాని శుభముకలుగును.

క. ఇలనివి సితపక్షఫలం,
‡ బులు, బహుళమునందున ఫల । ములు విపరీతం
బులు, గను పొసంగుచుండును,
చెలువుగ నిలలోన నెపుడు । శిఖనరసింహా. 158

తా. ఓ నరసింహస్వామీ! ఈ బల్లిపాటును గూర్చి పైపద్యములందు చెప్పిన ఫలములన్నియు శుక్లపక్షమును గుఱించి వ్రాయబడినవి. కృష్ణపక్షమునందు ఫలములు విపరీతముగా జరుగును.

క. ధర షష్ఠ్యష్టమి నవమన,
§ భరణియు మఖపూర్వభాద్ర । భంబులనినభూ
ధరణీజుని వారంబుల,
స్థిరమగు విపరీతఫలము । శిఖనరసింహా. 159

‡ పై 158, 159 పద్యములు రెండు నాలుగు ప్రతులలోనులేవు. § ఈ పద్యములందలి వివరంబు లేగ్రంథమునందును ఉన్నట్లు గానబడవు, కావున రెండు పద్యములను గూర్చి ప్రాజ్ఞులే యూహించుకొన ప్రార్థన.

సూచన:—ప్రాతప్రతులలో ఇక్కడనుండి లొండపాటుగలదు—దానిలో 88 పద్యమునుండియే గలదు.

తా. ఓ నరసింహస్వామీ! షష్ఠి, అష్టమి, అమావాస్య, లందును భరణియు, మఖపూర్వభాద్రానక్షత్రములందును, శని, ఆది వారము లందును పైనిఁజెప్పిన ఫలములకు విపరీతఫలము కలుగును.

—: సర్పదర్శనశకునము :—

సూచన:—ఈసర్పశకునమునకు ముందే అదురుపాట్లు. రెండు నాల్గు ప్రతుల లోనుగలవు.

క. ఉరగము కురగపు జగడము,
ధర కలహము గలుగు నద్భు । తంబులు పుట్టున్
చెర చొకటి పాఱ భూపతి
సిరిచెడి తాఁజెడు నిజంబు । శిఖనరసింహా. 160

తా. ఓ నరసింహస్వామీ! రెండు పాములు కలహించు చుం డఁగా జూచినచో పోట్లాట కలుగును. అద్భుతములు పుట్టును. ఒకటి పారిపోవుచుండగా చూచిన రాజు ధనహీనుఁడై తానభ్రష్టుఁడగును.

క. చచ్చిన పామును గనుగొనఁ
జచ్చిన వార్తయును బుట్టు । సత్యము గూడన్
నచ్చుగ సతిపతి గనుఁగొన
చెచ్చెర బహుశుభము గలుగు । శిఖనరసింహా. 161

తా. ఓనరసింహస్వామీ! చచ్చిన పామును చూచినచో చచ్చిన వార్తనువినును. రెండు పాములు కలసి సంభోగించునపుడు చూచిన చో శుభముకలుగును.

క. చెట్టు దిగు పాముఁజూచిన
పట్టపు రాజులకుపీడ, । ఫలమల్పులకున్
చెట్టెక్క దొరుకు శుభములు,
చిట్టా బళగిరి విహార । శిఖనరసింహా. 162

తా. ఓ చిట్టా బళిగిరియందు విహరించే నరసింహస్వామీ! పాము చెట్టుదిగుట రాజులు చూచినచో దారిద్ర్యము. దరిద్రులు చూచినచో సంపద కలుగును. చెట్టెక్కునపుడు చూచిన శుభములు కలుగును.

క. ఉగర మిలుఁజేర ధనపతి
† దరిఁజేరా పేదవాఁడు । ధనపతియగు, పా
మురవడి నిలు వేళఁబాఱిన
‡ సిరిచెడు నుభయులకు ధరను । శిఖనరసింహా. 163

తా. ఓ నరసింహస్వామీ! పాము తనయింటిలో ప్రవేశించు చుండగా భాగ్యవంతుఁడు చూచిన దరిద్రుఁడగును. దరిద్రుఁడు చూచిన భాగ్యవంతుఁడగును. పాము యింటినుండి బయటికి పోవుట చూచెనేని ఉభయులకు సంపదలు నశించును.

క. § పామరుగు జాడ గనినపు
డేమరకను, వెనుక కడుగుఁ । బెట్టుచు, జనియా
పామడుగుఁ గాల దుడిచియు
$ శ్రీమెరయుఁ బ్రయాణమయిన । శిఖనరసింహా. 164

తా. ఓ నరసింహస్వామీ! పాము పోయిన బాట కనబడగానే వెనుకకు అడుగు పెట్టుచు ఆబాటను కాలితో తుడిచి ప్రయాణముఁ జేసినచో శుభము కలుగును.

క. ఎడమ దెసనుండి తోఁకయు
పడిగెత్తుక కుడికిఁ జనిన । బహుశుభమగు, నా
పడిగెత్తిన మృష్టాన్నము
చెడులేకను కలుగు చుండు । శిఖనరసింహా. 165

† దరిచేసా ‡ సిరిజెడును భయంబుగలుగును. అని పాఠాంతరములు.

§ పామడుగు $ శ్రీ మెరయగ జనిన శుభము. అని పాఠాంతరములు.

తా. ఓ నరసింహస్వామీ! పాము ఎడమవైపున నుండి తోఁకను పడిగను యెత్తి కుడివైపునకు పోవుట చూచిన మిక్కిలి శుభము. పడిగమాత్రమే ఎత్తిపోయిన మృష్టాన్నము లభించును.

క. తెరవునఁ జెదరక నుండిన
స్థిరశుభమౌఁ దొలఁగెనేని । చెడుసిరి, కుడినుం
డరగము నడుమనుగనుఁగొన
సిరిచెడి రోగములఁబడును । శిఖనరసింహా. 166

తా. ఓ నరసింహస్వామీ! పాము దారిలో బెదరి పోకుండ యుండినచో శుభము. పారిపోయినచో సంపదలు పోవును. కుడినుండి పాము యెడమవైపునకు పోవుట నడుమను చూచినచో ధనము పోయి రోగములు గలుగును.

క. వలపలివెస సర్పమురా
ఫలమగుఁ దలఁచిన తలంపు । పడిగాడించన్
ఇలునేలు నట్టి దొరయగు
చెలువగు శుభశకునమంద్రు । శిఖనరసింహా. 167

తా. ఓ నరసింహస్వామీ! పాము కుడివైపునుండి వచ్చినయెడల తలచిన తలంపులు కలుగును. పడిగ నాడించినచో రాజభోగము కలుగును.

క. ఎడమదెస పాముఁగనుగొని
నడచినఁజెడు, తిరిగిచనిన । నయముగమూర్ఖం
బడరుచు బోయిన నరుఁడిలఁ
జెడిపోవుట సిద్ధమంద్రు । శిఖనరసింహా. 168

తా. ఓ నరసింహస్వామీ! పామును తనకు యెడమవైపున జూచి నడచిన యెడల కార్యము చెడును. వెనుకకు తిరిగిపోయినచో మంచిదే కాని, అట్లే ప్రయాణముచేసినచో చెడిపోవును.

క. నడిదారినున్న పాముటు
కడుపున పైఁజేసి పొరలఁ । గాగని, నూరా
మడమైన దిరుగ మేలగుఁ
జెడివచ్చును తిరుగకున్న । శిఖనరసింహా. 169

తా. ఓ నరసింహస్వామీ ! మార్గమధ్య మందున్న పాము కడుపున పైగాఁజేసి పొరలఁగా చూచినచో; ఆ ప్రయాణము నూరామడైనను తిరిగి, మానవలయును. లేని యెడల కీడుకలుగును.

క. కని నప్పుడె పడిగెత్తిన
ఘనముగఁ బ్రతుకుదురు శుభము । కల్యాణమగున్
ధనవతు లగుదురు పేదలు
చినరాయో బళగిరి విహార । శిఖనరసింహా. 170

తా. ఓ నరసింహస్వామీ ! పాము తనను చూచి పడిగెత్తి ఆడినచో శుభము కల్యాణము సిద్ధించును. పేదవారు ధనవంతు లగుదురు.

క. పుట్టపయి సర్పమెక్కిన,
పట్టుగధనమబ్బు, జయము । బహుపేదలకున్
గట్టిగఁ జెడు సంపన్నుఁడు
చిట్టా బళగిరివిహార । శిఖనరసింహా. 171

తా. ఓ అహోబల పర్వతమందు విహరించే నరసింహస్వామీ ! పాము పుట్టపై కెక్కుచుండగాఁ జూచిన యెడల దరిద్రుఁడు ధనికుఁడగును. ధనికుఁడు ధరిద్రుఁడగును.

క. చేను మడితోటనుండియు
నానఁగ పడిగెత్తి యాడ । నాఫలమలరున్
వానిఁగని పాఱవాఁడా
చేనిఫలముదినఁగ లేదు । శిఖనరసింహా. 172

తా. ఓ నరసింహస్వామీ! రైతు చేనుదగ్గఱకు గాని, మడి దగ్గఱకుగాని పోయినపుడచట పాము పడగవిప్పి ఆడుచుండినచో అవి బాగుగా ఫలించును. అది రైతును జూచి పాఱిపోయినచో అందులో పండిన పంట రైతు అనుభవింపడు.

క. విత్తనము విత్తఁబోయిన
సత్తుగ పడిగెత్తియాడు । సర్పము గంటే,
మొత్తముగఁబండు ధాన్యము
చిత్తము రంజిల్లఁజేయు । శిఖినరసింహా. 173

తా. ఓ నరసింహస్వామీ! విత్తనములు చల్లఁబోవునపుడు పాము పడగెత్తి యాడుట చూచినచో సమృద్ధిగా పండి రైతునకు సంతోషము గల్గించును.

క. పురిమొగ పాలను సర్పము
$ చొరఁబడఁ బురజనుల కమరు । సుఖమును బురమున్
బరువడిఁ నిలిచినఁ బ్రజలకు
సిరి చెడి రాజాజ్ఞగలుగు । శిఖినరసింహా. 174

తా. ఓ నరసింహస్వామీ! పురము మొగసాలయందు (పురము వాకిటి చావడి) పాము ప్రవేశించుటఁ జూచెనేని పురజనులకు సుఖము. పురమొగసాల యందు నిలిచినచో ధననాశనమయి ప్రజలకు రాజాజ్ఞగలుగును.

$ వావిళ్ళవారి ప్రతియందీ క్రింది విధముగానున్నది.
క. పురి మొగసాలను సర్పము, చొరఁ బడుటను గాంచెనేని ♦ శుభములు తొలఁగున్
పరికింపఁ జనిన కార్యము, స్థిరముగ నాపదలఁ జేయు ♦ శిఖినరసింహా.
ఈపద్యమునందలిభావము వ్యతిరేకముగానున్నది కావునప్రాజ్ఞులూహించుకొనవలెను.

క. పాము నొకపాము మ్రింగిన
నామహాపడి ప్రజలు సతిసు । తాదులును గ్ర
గ్రామణ్యముఁ జేసిన ధర,
క్షేమంబులు తప్పి చెడును । శిఖనరసింహా. 175

తా. ఓ నరసింహస్వామీ! పామును యింకొక పాము మ్రింగుటనుఁ జూచెనేని కఱువు వచ్చును.

క. పురమును జొర మొగసాలను,
యురగ ధ్వని కుడిని మేలు । నొప్పగు. శుభముల్
దరి దప్పి యెడమ వినఁ జెడు,
చిఱు బున్నులు వినినివాఁడు । శిఖనరసింహా. 176

తా. ఓ నరసింహస్వామీ! పురము ప్రవేశించు నపుడు మొగసాలయందు కుడివైపున పాము యొక్క కూత వినినచో శుభము. ఎడమవైపున విననచో కీడు.

క. ఉరగధ్వని విని పురమునఁ
జొరవచ్చును, వెలుపలైన । చో మొగసాలన్,
నెరపైనముఁ బోరాదఁట,
‡ సిరివరదా! § యదుగుఁడైన । శిఖనరసింహా. 177

తా. ఓ నరసింహస్వామీ! బయటనుండి వచ్చెడివారు పాము కూతవిని పురిని ప్రవేశింపవచ్చును. పురినుండి వెళ్ళేటప్పుడు మొగసాలయందు పాముకూత వినబడినచో ప్రయాణము మానవలయును.

క. పామును, పామన శుభమగు,
† బామట పడిగెత్తఁ జూడ । బహుశుభమగునా,
పాముతనుఁ జూడఁగనుఁగొన,
జీమూతపు గష్టమగును । శిఖనరసింహా. 178

---

‡ విశే;— సిరిమగఁడా! § యడిగనేని, యడిగడైన పాఠాంతరములు.

† పామను (ట) పడిగెత్తజూడ ♦ బహుసంపదలుం, పాఠాంతరము.

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణమగు నపుడెవ్వరేని "పాము పా" మని అరచినచో శుభమగును. పాము పడిగెత్తియుండ తానుఁ జూచినచో మిక్కిలి మేలు. ఆపాము తనను చూచుట తానుఁజూచె నేని వర్ష భయము కలుగును.

క. వలవలిదెస సర్పము గన
తలనెత్తినఁ జుట్టఁబడినఁ । దగపచ్చనిచె
ట్టులనెక్కిన సామ్రాజ్యము
జిలువల దొరశుభము లొసఁగు శిఖనరసింహా. 179

తా. ఓ నరసింహస్వామీ! పాము తన కుడివైపున కనబడినను పడగనెత్తినను, చుట్ట చుట్టుకొని యున్నను, పచ్చని చెట్టెక్కినను. రాజభోగములు కలుగును.

—: పి ల్లి శ కు న ము :—

(పిల్లి శకునము మూడు ప్రతులలోను లేదు.)

క. శకునముల జూడ వలసిన
సకల క్రియలందుఁ బిల్లి । శకునంబులఁ జూ
డక చేసినఁ జెడు కార్యము
చికిలీ కత్తి నటుకగును । శిఖనరసింహా. 180

తా. ఓ నరసింహస్వామీ! సకల క్రియలందును శకునములఁజూడ వలసినచో; పిల్లి శకునము ముఖ్యము. చూడకుండఁగ చేసినయెడల తుడిచిన కత్తి తెగినట్లుగా పనులు చెడిపోవును.

క. అడ్డముగ పిల్లి వచ్చిన
నడ్డగుకార్యంబులెల్ల । నవసవ్యముగా
బిడ్డవలె చుట్టుఁదిరిగిన
చెడ్డగు కార్యంబులెల్ల । శిఖనరసింహా. 181

తా. ఓ నరసింహస్వామీ! పిల్లి అడ్డముగా వచ్చినచో కార్యము లన్నియు చెడిపోవును. అపసవ్యముగా పిల్లి తన చుట్టు తిరిగినచో కార్యహాని యగును.

క. చనుచుఁ బ్రదక్షిణముగఁ జు
ట్టినఁ గొంచెపు జెఱుపుకలుగు, । ఢీకొని కాట్లా
డిన కలహంబౌనగూడును,
చినయో బళగిరి విహార । శిఖనరసింహా. 182

తా. ఓ నరసింహస్వామీ! పిల్లి వెళ్లుచు తన చుట్టు ప్రదక్షిణముగా తిరిగిన యెడల స్వల్పనష్టము. పిల్లులు ఢీకొని కాట్లాడుచున్న యెడల కలహము కలుగును.

క. మూషకమును కరుచుక, సం
తోషంబున నెదురుపడిన । తోడనె శత్రుల్
శోషించి యోడిపోదురు,
శేషఫణీశ్వర శయాన । శిఖనరసింహా. 183

తా. ఓ పన్నగశయనా నరసింహస్వామీ! పిల్లి యెలుకను నోట, గఱచుకొని సంతోషముతో నెదురుగా వచ్చినచో శత్రువులు నశించి పోదురు.

క. జోరుపనులందు నడుమను
దూరిన నా పనులుచెడును । తోడనె నాయా
కార్యములు నిలుప వలయును
క్షీర సరిత్పతిశయాన; । శిఖనరసింహా. 184

తా. ఓ పాల్కడలి శయనా! నరసింహస్వామీ! తొందరగా పనులు చేయుచుండగా పిల్లి మధ్యలో చొరబడినచో ఆకార్యములుచెడును. కావున వెంటనే ఆపవలయును.

క. ఓతువు మైథునమును కన
చేతికి వచ్చెడుధనంబు । చేరదు స్త్రీపుం
జాతుల పిలుపులు వినఁబడ
చేతముచెడు పయన మొదవు । శిఖనరసింహా. 185

తా. ఓ నరసింహాస్వామీ! పిల్లి సంభోగించునపుడు చూచినచో ధన నష్టము. ఆడ పిల్లి మగపిల్లి వీట్ల పిలుపులువినబడిన యెడల మనః క్లేశము కలుగును. ప్రయాణము కలుగును.

క. మోరన్ గడిగిన బంధులు
కోరిక జనుదెంత్రు; మఱియు । గుక్కలభీతిన్
పేరెంబిడ నరిభీతియు
చేరున్ పయనంబునందు । శిఖనరసింహా. 186

తా. ఓ నరసింహాస్వామీ! పిల్లి తన మూతిని నీళ్లలో కడుగుకొను నెడల బంధువులు వత్తురు. కుక్కలను చూచి భయముచే పరుగెత్తినచో శత్రుభయము ప్రయాణము నందుకలుగును.

క. ఎలుకలకు వెఱచి పాఱిన
కలుగుఁ విఘ్నములకడ్డు । కనిన నిసువులన్
బిలుచుక వచ్చిన విఘ్నము,
శిలశాసన మగుచునుండు । శిఖనరసింహా. 187

తా. ఓ నరసింహాస్వామీ! పిల్లి యెలుకలకు భయపడి పారిపోయినచో విఘ్నమును హరించును. తన పిల్లలను తీసుకొని వచ్చిన యెడల విఘ్నములు కలుగును. ఇది నిశ్చయము.

క. శీలిత బయనం బగునపు
డాలయ పుంగు మ్మమందు । నటనెదురైనన్
వాలాయ మింటఁ దిరిఁగిన
చీలికి దోషంబులేదు । శిఖనరసింహా.

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణ సమయమునందు పెంపుడు పిల్లి గుమ్మము ముందర కనఁబడినచో దోషములేదు.

క. పిల్లల నోటం గఱచుక
వెళ్లిన స్థల చలనమగును! పిల్లికిభయమున్
మెల్లగ దాగుటగన విల
సిల్లును కార్య సఫలంబు। శిఖినరసింహా. 189

తా. ఓ నరసింహస్వామీ! పిల్లి తన పిల్లలను నోట కరచుకొని పోవునెడలస్థాన భ్రష్టమగును. తనను చూచి భయపడిదాగుకొన్నచో కార్యము సిద్ధించును.

క. ఆరోగ్యము కక్కినచో
ప్రేరిమి మల మూత్రములను। విడిచినరోగం
బారూఢి సంభవించును
క్షీర సరిత్పతిశయాన। శిఖినరసింహా. 190

తా. ఓ పాల్కడలిశయనా! నరసింహస్వామీ! పిల్లి కక్కుట చూచినచో ఆరోగ్యము. మలమూత్రములను విడుచుట చూచినచో రోగము కలుగును.

—: కుక్కల శకునము :—

(ఈ శకునము 8 ప్రతులలో లేదు.)

క. కుక్కకుడికాల దన కుడి
ప్రక్కన్ దేయంగమైన। బరుకుచు వెళ్లన్
గ్రక్కున గన పయనంబుల
చిక్కును లాభంబుజయము। శిఖినరసింహా. 191

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణ సమయమునందు కుక్క కుడికాలితో తనకుడి వైపున దేయంగమునైన గాని బిరుకుచుపోయినచో మిక్కిలి లాభము కలుగును.

క. మఱియు నమేధ్యంబైనను
బురదైననుఁ బూసికొని చె । వులు జాడించన్
ధరవయనంబులఁ జూచిన
స్థిరముగ మృత్యు భయమగును । శిఖనరసింహా. 192

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణ సమయమునందు కుక్క అమేధ్యమునుగాని బురదనుగాని పూసికొని చెవులు జాడించుచు, కన బడినచో మృత్యు భయము కలుగును.

క. గ్రామాధి పతింటి మొగన్
సీమముతో నుదయమందు । నిత్యము కుక్కల్
బొమనుచు మొరగ బదిలై
సీమ న్నడబాసిపోవు । శిఖనరసింహా. 193

తా. ఓ నరసింహస్వామీ! ప్రతిదినమును ఉదయ కాలమునందు కుక్కలు గ్రామాధికారి యింటివైపు మొగముపెట్టి అరచు చుండిన యెడల ఆత డుద్యోగము బదిలీయై ఆ దేశము వదలి పోవును.

క. గ్రామపు టాగ్నేయ దిశను
దీమసమున రెండు మూఁడు । దినముల్ భానున్
ఆముకొని చూచి మొరిగిన
సీమన్ జోరాగ్ని భయము । శిఖనరసింహా. 194

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు గ్రామమునకు అగ్నేయ దిక్కున సూర్యుని చూచుచు, రెండు మూఁడు దినములు మొరిగినచో చోరాగ్ని భయము కలుగును.

క. ఆలాగే మధ్యాహ్నము
వాలాయము మొరిగెనేని । పడుమృత్యువుచే
నాలాగ పరాహ్నంబున,
శీలంబుగ మొరుగ కలఁత । శిఖనరసింహా. 195

తా. ఓ నరసింహస్వామీ! అదే ప్రకారము మధ్యాహ్నము నందు మొరుగు నేని మృత్యుభయము. అపరాహ్ణ కాలమునందు మొరిగె నేని కలహము కలుగును. పై ఫలములు గ్రామమునకు చెల్లును.

క. సందెకడ నినుని కభిముఖ
మొందుచు శునకంబు లేడ్వ । నొనగూడును కా
పుందనములు బహు నష్టము
చెందెద రనయుంబు నిజము । శిఖనరసింహా. 196

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు సాయంకాలము నందు సూర్యాభి ముఖములై లేడ్చినచో కాపులకు కీడుకలుగును.

క. సందెకడ నగ్నిదిశ, నా
క్రందనములు చేయుచున్న । గ్రామంబునకున్
తొందరగ దొంగ లొత్తురు
చిందను దర్శన ధురీణ । శిఖనరసింహా. 197

తా. ఓ నరసింహస్వామీ! సాయంకాలము నందు కుక్కలు ఆగ్నేయ దిక్కును చూచుచు యేడ్చినచో ఆగ్రామమునకు కొలంది రోజులలో దొంగలు వత్తురు.

క. ఏ యింటి ముందు కుక్కలు
పాయక తలవంచి నేల । బఱుకుచు నేడ్వన్
ఆ యింటి బిడ్డలకు మృతి
చేయున్ తప్ప దిది, నిజంబు । శిఖనరసింహా. 198

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు యింటి ముందు తల వంచి నేల బఱుకుచు నేడ్చినచో ఆ యింటి బిడ్డలకు మృత్యువు గలుగును.

క. ఏ వీథిలోనఁ గుక్కలు,
ఆ వని శోకింప నెన్ని ॥ దినములలోనన్
పోవును వీనుం గొక్కటి
సేవక సేవధి రమేశ ॥ శిఖినరసింహా. 199

తా. ఓ నరసింహస్వామీ ! కుక్కలు యే వీధిలోగాని "ఆవని" యేడ్చినచో; వారం రోజులలో ఆవీధియందొక మరణము జరుగును.

క. మిన్నుఁగని కుక్కలేడ్చిన,
వన్నగ వర్షంబు, నింటి ॥ పై నేడ్చిన, లో
నున్న మనుజులకు భయమగు
చిన్నా బళగిరివిహార ॥ శిఖినరసింహా. 200

తా. ఓ అహోబళగిరి యందు విహరించే నరసింహస్వామీ ! కుక్కలు ఆకాశము చూచి యేడ్చినచో వర్షము కురియును. ఇంటిపై కెక్కి యేడ్చినచో ఆ యింటిలోని మనుష్యులకు భయము కలుగును.

క. గోపురము పైన నేడ్చినఁ
బాధించున గ్రామమందు ॥ బహురోగంబుల్
గోపృథివి యందు నేడ్చినఁ
శ్రీపతి పశుహాని యగును ॥ శిఖినరసింహా. 201

తా. ఓ లక్ష్మీనృసింహస్వామీ ! కుక్కలు గోపురము మీఁద నెక్కి యేడ్చినచో నాగ్రామమునందేక రోగములు కలుగును. పశువులు సంచరించు స్థలమునం దేడ్చినచో పశువులకు కీడుకలుగును.

క. మిద్దెల వాముల గూర్చొని
రద్దిగ నేడ్చినను వాన ॥ రయమున వచ్చున్
వద్దనుచు మొత్తుకున్నను
సిద్ధము వర్షంబు కురియు ॥ శిఖినరసింహా. 202

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు మిద్దెల మీఁదను వాముల మీఁదను కూర్చుండియేడ్చినచో ఎక్కువ వర్షము కురియును.

క. ఎద్దడినిఁ కుక్క లఱచుచు,
పెద్దగఁ గుంకు లిడి తలలు । విదలించినచో,
వద్దుగ వానలు కురియును,
సిద్ధము పదిరెండొ దినము । శిఖనరసింహా. 203

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు ఎద్దడిగానున్న కాలమందు అఱచుచు నీళ్లయందు మునిఁగి తలలు విదలించినచో వర్షము 12 దినములలో కురియును.

క. కాటి వరకూరి నుండియు,
పాటిగ శునకంబు లేడ్చి । పరుగెత్తినచో;
మేటయిన గొప్పమనిషికి
చేటగు మరణంబుఁ జెందు । శిఖనరసింహా. 204

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు గ్రామమునుండి యేడ్చుచు శ్మశానము వరకు పరుగెత్తెనేని గ్రామములో పెద్ద మనిషికి కీడు గలిగి మరణించును.

క. వాకిటపై తలమోపుచు
తోకను వీథికిని జాచి । తోడ్తోనేడ్వ
వీకమెయి నింటివారికి
చేకొనురోగములు, మిగుల । శిఖనరసింహా. 205

తా. ఓ నరసింహస్వామీ! కుక్క యింటి వాకిలిమీఁద తల మోపి తోక వీథిలోనికి చాచి వెంటవెంటనే యేడ్చినచో యింటిలోని వారికి రోగము కల్గును.

క. వ్రాలి తలఁగడపపై నిడి
వాలం బింట్లోకిఁజాచి । వాగిన నిలుయి
ల్లాలు రహస్థితి మిండల
శీలముకలదై చరించు । శిఖనరసింహా. 206

తా. ఓ నరసింహస్వామీ! కుక్క తనతలను గడపమీద బెట్టి తోకను యింటిలోనికి చాచి యేడ్చుచుండెనేని ఆయింటి యిల్లాలు చెడుగుణముగలదై యుండునని తెలియవచ్చును.

క. గోడను గోళ్లను కుక్కలు
తీడుచు పెకలించి యేడ్చి । తే దొంగలచే
గోడకు కన్నము బడి మఱి
చేడెల సొమ్ములు తొలంగు । శిఖనరసింహా. 207

తా. ఓ నరసింహస్వామీ! కుక్కలు గోళ్లతో గోడను గోకుచు పెకలించుచు యేడ్చినచో గోడకు కన్నము బడి స్త్రీల సొమ్ములు పోవును.

క. చాకుడు కుక్కొక కంటితో
శోకించుచు కూడుదినక । సొరుగుచు నుండన్
లోకోత్తర గుణుఁడైనను
చేకొను శోకంబు మిగుల । శిఖనరసింహా. 208

తా. ఓ నరసింహస్వామీ! పెంపుడు కుక్క ఒక కంటితో నీరు గార్చుచు అన్నముతినక దుఃఖించు చున్నయెడల ఆయజమాని గొప్ప వాఁడైనను దుఃఖము పాలగును.

క. ఎడమటి మోకాల్ మూర్కొన
కడు ధనలాభంబు, కుడిని । కాంతల కలహాల్
కుడితొడ మూర్కొన శుభమగు
చెడు గెడవను కలహమగను । శిఖనరసింహా. 209

తా. ఓనరసింహస్వామీ ! కుక్క యెడమ మోకాలు మూచూచినచో ధనలాభము కుడి మోకాలు మూచూచినచో స్త్రీకలహము, కుడితొడను మూచూచినచో శుభము, ఎడమతొడను మూచూచినచో కీడు కల్గును.

క. పయన మగువారి కాలిన్
కుయి కుయి యని మూర్కొనంగ । కొనసాగదు నా
పయనం బెవ్వారికి భువి
చెయిజారును చేతిదుడ్డు । శిఖినరసింహా. 210

తా. ఓ నరసింహస్వామీ ! ప్రయాణమై వెళ్లు వారి కాలి కుక్క "కుయికుయి" అని యరచుచు మూర్కొనినచో; ఆ ప్రయాణము కొనసాగదు. చేతియందున్న ధనముపోవును.

క. ఊకారంబున మొఱిఁగిన
ప్రాకటముగ నర్థసిద్ధి । ప్రక్కను యెడమన్,
ఐకారంబున మేలగు
చేకొను "ఔవ"నఁగ తప్పు । శిఖినరసింహా. 211

తా. ఓ నరసింహస్వామీ ! కుక్క "ఊ" అని యెడమ ప్రక్కయందు మొఱిఁగినచో ధనలాభము "ఐ" అని మొఱిఁగినను మేలే, "ఔ" అని మొఱిఁగినచో కీడు.

క. కాలికి నడ్డంబై తన
వాలము రుద్దుచును వెనుక । వైపున మెఱుఁగన్
లీలగ సొమ్మును దొంగకు
శీలత చూపుటకు పిలువు । శిఖినరసింహా. 212

తా. ఓ నరసింహస్వామీ ! కుక్క కాలికి నడ్డముగా వచ్చితోఁక రుద్దుచు వెనుక వైపున మెఱుగు నెడల ధనము దొంగల పాలగును.

క. గట్టిగ నేడ్చుచు కూఁతలు
బెట్టుచు పరుగెత్తదాని । వెంటనె జనినన్,
తట్టున హేతువు తెలుసును
చిట్టా బళగిరివిహార । శిఖనరసింహా. 213

తా. ఓ అహోబలగిరి యందు విహరించే నరసింహస్వామీ! కుక్క గట్టిగ నేడ్చుచు కూయుచు పరుగెత్తుచున్నచో దాని వెంటనే వెళ్లినచో కారణము తెలియును.

క. పరువున బడుకొని యేడ్చిన
పరువు పయిన్ బండు వారు । వ్యాధిగ్రస్తుల్
చిఱుతలకు పాలు గుడిపిన
స్థిరముగ సంసారవృద్ధి । శిఖనరసింహా. 214

తా. ఓ నరసింహస్వామీ! కుక్క పరువుమీద పండుకొని యేడ్చినచో ఆపరువుమీద పరుండు వారికిరోగము వచ్చును. తన పిల్లలకు పాలు యిచ్చినచో సంసారవృద్ధియగును.

క. శ్వాన సురతంబుఁ గనుఁగొన
మానుగ మరునాఁడు పయన । మగుమనుటసుమీ!
ఆనాఁడ పయన మాపుము
శ్రీనిలయా! తెలియవలయు । శిఖనరసింహా. 215

తా. ఓ లక్ష్మీకరమైన నరసింహస్వామీ! ప్రయాణసమయమున కుక్కలు సురతమును చూచిన యెడల ఆనాఁడు ప్రయాణమాపి, మరుదినంబున పోవలయును.

క. లాంగూల హీనశునకము
నుంగన కీడగును నలువు । నుంగను కుక్కన్
చెంగట గన పని సఫలము
చెంగించును కుంటికుక్క । శిఖనరసింహా. 216

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణసమయమందు తోకలేని కుక్కను చూచిన కీడు, నల్లకుక్కను చూచిన శుభము. కుంటి కుక్కను చూచిన అపజయము కలుగును.

—: నక్కలశకునము :—

(నక్కల శకునము 3 ప్రతులలోను లేదు)

క. నక్కను శునకము కఱచుట,
గ్రక్కునఁజూచినను శుభము। కలుగును, నక్కల్
చక్కగఁ గూయుటఁ జూచిన
చిక్కును క్షేమంబు ధనము। శిఖనరసింహా. 217

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణసమయమున నక్కను కుక్క కఱచుచుండఁగా చూచిన యెడల శుభము. నక్కలు కూయుచున్న యెడల ధనలాభము క్షేమము గలుగును.

క. వాటమగు కాటి కొరవిని
నోటం గఱచుకొని యెదుట। నుంగనపడినన్
గాటమగు దుఃఖ మశుభము
చేటును కలిగించునంద్రు। శిఖనరసింహా. 218

తా. ఓ నరసింహస్వామీ! ప్రయాణసమయమున నక్క కాటి లోని కొరకంచు నోటకఱచుకొని యెదురుగా గనఁబడినచో దుఃఖము కలుగును.

క. ఘోటకముల మఱిపశువుల
కూటు వలాజంబుకముల। కూతలువినుచున్
దాటి మల మూత్రములనిడ
చేటుగలుగు వానికెపుడు। శిఖనరశింహా. 219

తా. ఓ నరసింహస్వామీ! గుఱ్ఱములుగాని ఆవులుగాని నక్కల కూతలువిని గంతులువైచి మలమూత్రములను విడిచినచో వానికి కీడుకలుగును.

క. "హూంహూ! టూటూ!" యనురవ
హాహా శ్రేయంబుశిశిర । మందున, సత్యం
"బోహో! యీహీ!" యనినను
శ్రీహృద్వల్లభ విపత్తు । శిఖనరసింహా. 220

తా. ఓ లక్ష్మీమనోవల్లభా! నరసింహస్వామీ! నక్కలు శిశిర ఋతువునందు "హూంహూ! టూటూ! హాహా" యని కూయునెడల శ్రేయస్సుకలుగును. "ఓహో! ఈహీ!" అని కూయునెడల కీడుకలుగును.

క. "టట్టా" యని కూసినచో,
పట్టుక పథికులను జంప । వ్యాఘ్రాదులకున్
గట్టి పిలుపంచుఁ దెలుపుట
చిట్టాబళగిరివిహార । శిఖనరసింహా. 221

తా. ఓ అహోబలగిరి యందు విహరించే నరసింహస్వామీ! ప్రయాణసమయమై పోవువారికి, "టట్టా" అని కూయు నక్కకూత వినబడినచో, తాను వ్యాఘ్రాది దుష్టమృగముల బాధకు, లోనగుదునని గ్రహించవలెను.

క. "క్లోళ్లో! కీళ్లో! కూళ్లో!
నాళ్లో! లోళ్లో!" యటంచు । నక్కలుకూయన్
పాళెములు కాలిపోవును
శ్రీలలనా హృద్విహార । శిఖనరసింహా. 222

తా. ఓ లక్ష్మీమనోవిహార నరసింహస్వామీ! నక్కలు "క్లోళ్లో! కీళ్లో! కూళ్లో! నాళ్లో! లోళ్లో!" అని కూసినచో గ్రామములకు అగ్ని యము కలుగును.

—: గరుత్మంతునిశకునము :—

(ఈ గరుత్మంతుని శకునమునకు ముందు పాలపక్షిశకునము కొన్ని. ప్రతులలో గలదు.)

క. కట్టిన బహుకష్టములగుఁ
జుట్టిన శుభఫలములబ్బు । నూటిగఁదీర్చన్
పెట్టిన బంగరు పంటగుఁ
చిట్టాబళగిరి విహార । శిఖనరసింహా. 223

విశేషాంశములు = కట్టుట అనఁగా = ఎడమనుండి కుడివైపునకు పోవుట, చుట్టుట అనఁగా = ప్రదక్షిణముగా తిరుగుట, తీర్చుట అనఁగా=కుడినుండి యెడమవైపునకు పోవుట.

తా. ఓనరసింహాస్వామీ ! గరుత్మంతుఁడు ప్రయాణసమయము లందు కట్టినచో కష్టములు కలుగును. చుట్టినచో శుభముకలుగును. తీర్చినచో ధనలాభము కలుగును.

క. కామించి మేతఁ గఱచుక
† స్వామీ! కృష్ణాయటన్న । సకలంబునకున్
శ్రీమంతిమైన శుభమగు,
‡ క్షేమంబున క్షేమకారి । శిఖనరసింహా. 224

తా. ఓ నరసింహాస్వామీ! గరుత్మంతుఁడు మేతను నోటిలో పెట్టుకొని "కృష్ణా!" అని అరచినచో సకల శుభములు కలిగి విశేష సౌఖ్యములు కలుగును.

క. ఏదిక్కునకుందవిలిన
♦ నాదిక్కున శుభఫలంబు । లందును సిరులం
దే దిక్కుఁగనుఁగొనినను
శ్రీదయితా! శుభములబ్బు । శిఖనరసింహా. 225

† స్వామిని పేర్కొనిన తీర్పు అని 3 ప్రాత ప్రతులలో గలదు. ‡ శ్రీమానిని హృద్విహార,శి: అని వావిళ్లవారిదానిలో గలదు.

♦ నాదిక్కున చరణమిలను బంధము సిరులం- అని 2 ప్రతులలో యున్నది.

తా. ఓ లక్ష్మీనృసింహస్వామీ! ఏవైపున గరుత్మంతుఁడు తనకు కనబడునో ఆదిక్కునందు శుభములు కలుగును. సంపదలు సిద్ధించును.

క. నల్లయు పాలయు గరుడుఁడు
నల్లలితము నక్క కుక్క । సరినిరుగడలం
దెల్లమును వెనుకఁగనుఁగొనఁ
జెల్లును త్రైలోక్యపదవి । శిఖనరసింహా. 226

తా. ఓ నరసింహస్వామీ! నల్లయు, పాలపిట్టయు గరుత్మంతుడు, కుక్క, నక్క ఇవి రెండువైపుల వెనుకనుండినచో గొప్ప పదవి లభించును.

క. ధారుణి పాలయు గరుడుఁడు
కోరిక కుడినుండి యెడమ । కుం బోయినచో
తీరుపు కుడికిన్ బోయిన
శ్రీరామా కట్టుటంద్రు । శిఖనరసింహా. 227

తా. ఓ నరసింహస్వామీ ! పాలపిట్టయు గరుడపక్షియు కుడి నుండి యెడమవైపునకు పోయినచో తీర్చుటని యర్థము. ఎడమనుండి కుడివైపునకు పోయినచో కట్టుటని యర్థము.

క. కొండలకు దీర్పుశుభమగు
కొండలకున్ గట్టు శుభము । ♦ కూర్చును మఱియున్
కొండలకు దర్శనంబే
చెందించును శుభఫలంబు । శిఖనరసింహా. 228

తా. ఓ నరసింహస్వామీ ! కొండలకు తీర్చుటయు మఱికొండలకు కట్టుటయు మఱికొండలకు దర్శనమును శుభములు కలిగించును.

---

† డల్లముగ వెనుక నుండిన. అని వావిళ్లవారి ప్రతిలోనున్నది.

సూచన:—227, 228, 229, 230. నంబర్లు గల పద్యములు 3 ప్రతులలోను లేవు.

♦ గలిగించు మఱిన్ అనియున్నది. యతి తప్పుటచే సవరించితిని.

క. నరులకు ప్రత్యూదయము ని
ద్దుర మేల్కొని కనులు దెరువఁ । దోడ్తో గరుడుం
డుర వడి దర్శన మిచ్చిన
చిర శుభ మాయువు జయంబు । శిఖినరసింహా. 229

తా. ఓ నరసింహాస్వామీ! మనుష్యులకు ప్రతినిత్యము ఉదయకాలమునందు నిద్రమేల్కొని చూచుటతోడనే గరుడుఁడు కనబడినచో; శుభజయము, ఆయువు, జయము, కలుగును.

క. నీరా కరముల చెంగట
గారుడ శకునంబు ఫలము । గాదెవ్వేళన్
నీరాభావంబగు దిశ
శ్రీరమణా! కలుగు శుభము । శిఖినరసింహా. 230

తా. ఓ నరసింహాస్వామీ! గరుడుని శకునము నీటిపట్టులందు ఫలముగాదు. నీళ్లులేని తావులందు శుభము కలుగును.

—: పాలపిట్ట శకునము :—

(ఇది మూడుప్రతులలో గరుడు శకునమునకు ముందున్నది)

క.* పప్పన్నము పై మాటయు
తప్పక పడిలాభ మొదవు । ధరమనుజులకున్
యొప్పైన పాలశకునము
చెప్పఁగ వలెనా! ఫలంబు । శిఖినరసింహా. 231

తా. ఓ నరసింహాస్వామీ! ప్రయాణసమయమునందు పాలపిట్ట కనబడినచో మృష్టాన్న భోజనము కలుగును.

---

* ఈ పద్యము 3 ప్రతులలోను లేదు.

క. సురపతిపై బహుచేటగు,
నరయఁగ నయ్యగ్నియందు । నతికష్టమగున్,
ధర సామ్రాజ్యము శుభములు,
సిరులలరును, యమునిమీఁద । శిఖినరసింహా. 232

తా. ఓ నరసింహస్వామీ! పాలపిట్ట తూర్పునఁ గనబడినచో చెఱుపు. అగ్నేయదిశఁ గనబడినచో మిక్కిలి కష్టము. దక్షిణదిశ యందు కనబడినచో రాజ్యసుఖము కలుగును.

క. నైరృతిని వాహనంబగు,
కోరిన లక్ష్మికరంబ । గున్ వరుణునిపై,
చారుతర కీర్తి శుభములు,
చేరును వాయవ్యమూల । శిఖినరసింహా. 233

తా. ఓ నరసింహస్వామీ! పాలపిట్ట నైరృతిదిశను, కనబడినచో వాహనములు. పశ్చిమదిశను కనబడినచో సంపద నతీర్తి. వాయువ్యదిశను కనబడిచో గొప్పకీర్తి శుభములు కలుగును.

క. ధన పతిపై మరణంబగు,
ఘనమగు నీశాన్యమూలఁ । గడుదుఃఖమగున్,
కనుపాల పక్షిశకునము,
చినరోబళగిరి విహార । శిఖినరసింహా. 234

తా. ఓ నరసింహస్వామీ! పాలపిట్ట ఉత్తరపు దిక్కునందు కన బడినచో మరణము. ఈశాన్యదిక్కునందు కనబడిచో మిక్కిలి కష్టము లగును.

క. వలపలనుండిన నెమ్మది,
వలపల నుండెడమజనిన । వలనగు శుభముల్
నెలనడుమనుఁ గనలాభము,
చెలు వెడలును కుడిని జనిన । శిఖినరసింహా. 235

తా. ఓ నరసింహస్వామీ! పాలపిట్ట కుడివైపున నుండినచో మంచిది. కుడినుండి యెడమకుఁ బోయినచో శుభము. నేల నడుమను చూచిన లాభము. ఎడమనుండి కుడివైపునకుఁ బోయిన కీడు కలుగును.

క. తన ముంగలఁ గనలాభము,
తన వెనుకనుఁ గనినకీడు । తప్పదు జనులను,
ఘన పాలశకున మందురు,
చినయోబళగిరివిహార । శిఖనరసింహా. 236

తా. ఓ చినయోబళగిరియందు విహరించే నరసింహస్వామీ! పాలపిట్టను తనముందు చూచిన లాభము. తనవెనుకను చూచిన కీడు కలుగును.

—: * కాకుల శకునము :—

క. ఒక్కటి దీర్చిన నిర్భయము,
మక్కట శుభఫలము రెండు । నటతీర్పంగన్,
నిక్కముగ మూఁడు దీర్చినఁ
జిక్కును నొకరాజ్యలక్ష్మి । శిఖనరసింహా. 237

తా. ఓ నరసింహస్వామీ! ఒక కాకి తీర్చినయెడల నిర్భయము. రెండు తీర్చినచో శుభము. మూఁడు తీర్చినచో రాజ్యలాభము, కలుగును.

క. తీరిచి కట్టిన మరణము,
తీలక మున్గట్టునేని । దీనతఁ గను, వి
స్తారము కట్టినఁ దీర్చినఁ
శ్రీరమణా! కార్యసిద్ధి । శిఖనరసింహా. 238

* ఇది ప్రాతప్రతులలో భారద్వాజమునకు వెనుక గలదు.

తా. ఓ లక్ష్మీరమణా! నరసింహస్వామీ! కాకి తీర్చి కట్టినచో మరణము. తీర్చకయే కట్టినచో దైన్యము. పలుసారులు కట్టి తీర్చినచో కార్యసిద్ధి కలుగును.

క. మేఁతయు గట్టియుఁ గఱచుక,
ప్రీతిగ వాయసము తీర్పఁ (బెనులాభము సే
నా తీర్చి యొకటి కట్టిన
స్ఫీతంబగు శుభము గలుగు (శిఖనరసింహా. 239

తా. ఓ నరసింహస్వామీ? కాకి మేఁతయు కట్టెయు ముక్కుతో కఱచుక తీర్చినయెడల మిక్కిలి లాభము. ఎక్కువ కాకులు తీర్చి ఒకటిమాత్రము కట్టినచో శుభము కలుగును.

క. దండిగ సరిగా జోడై,
రెండున్ మూఁడయినఁ దీర్పు (లేవడియగుచున్.
ఖండితముగఁ జెడుఁ గార్యము
‡ చెండున్ తలమీఁదిపనియు (శిఖనరసింహా. 240

తా. ఓ నరసింహస్వామీ! రెండుకాకులు రెండు మూఁడు పర్యాయములుతీర్చినచో దారిద్ర్యము. ఎటువంటి అనుకూలముగానున్న పనియైనను పాడగును.

క. వెనుకను ముందై తీర్చిన
పని లక్ష్మీకరము నగుచు (భాసిల్లును గ
ట్టినఁ గత్తిమీఁది సామగు
చినయో బళిగిరి విహార (శిఖనరసింహా. 241

‡ 1 రెండు తల మీఁద పడిన 4 చెండున్ తలమీఁద పడిన. అని పాత్ర ప్రతులలో కలదు, మొదటిది యతిభంగము. లేవడి=దరిద్రము.

తా. ఓ అహోబలగిరియందు విహరించే నరసింహస్వామీ ! కాకి వెనుకనుండి ముందుకువచ్చి తీర్చినచో కార్యము జయముగా కల్గును. కట్టినచో కార్యము కత్తిమీఁది సాముపలె అనుకూలమగుట కష్టము.

క. కోరిన యెడ బహు దూరము
నారయ నున్నతపు తీర్పు । లాలస్యమగున్
‡ చేరువ నేనుఁగు పొడవున
శ్రీరమణా ! తీర్పుమేలు । శిఖనరసింహా. 242

తా. ఓ నరసింహస్వామీ ! కాకి దూరముగానుండి తీర్చేనేని కార్య మాలస్యముగా అగును. సమీపమునుండి యెదురుగా యేనుఁగుపొడవున తీర్చినచో మేలుకలుగును.

క. వెనుదిక్కునుండి ముంగల
కును బోయిన శుభము లెదురు । కొనివచ్చిన పూ
నిన పని తడ గట్టినగతి,
చినయో బళగిరి విహార । శిఖనరసింహా. 243

తా. ఓ అహోబలగిరియందు విహరించే నరసింహస్వామీ ! కాకి వెనుకనుండి ముందునకు పోయినచో మేలు. ఎదురుగ వచ్చిన యెడల చెడును.

క. ఊరును నిల్లును వెడలఁగ
భోరునఁ దీర్చునను మేలు । భువిపైనము దాఁ
జేరు నిలునూరి ముందర
శ్రీరమణా ! కట్టమేలు । శిఖనరసింహా. 244

తా. ఓలక్ష్మీనరసింహా! ఊరినుండిగాని యింటినుండిగాని బయులు వెడలు నప్పుడు కాకులు గుంపుగా తీర్చినచో మేలు, ఊరిముందు గాని యింటిముందుగాని చేరునప్పుడు కట్టినచో మేలు కలుగును.

---

‡ చేరున నెదురగఁబొడవున పాఠాంతరము.

క. వాయస శకునంబెంచిన
బాయక గడుమార్గమందు । బనిలేదనుమీ!
యే యెడ నిలువురిముంగల
శ్రీయలరు శుభాశుభములు । శిఖనరసింహా. 245

తా. ఓ నరసింహస్వామీ! కాకియొక్క శకునము గూర్చి త్రోవ యందు విచారింప నక్కఱలేదు. ఊరిముందరను ఇంటిముందరను మాత్రమే పరీక్షింప వలయును.

క. వాయసమైథునమును గనఁ
♦ జేయున్ పదినెలలలోనఁ । జేటును మరణం
బేయెడలనైన నరులకుఁ
జేయగన శాంతి జపము । శిఖనరసింహా. 246

తా. ఓ నరసింహస్వామీ! కాకులమైథునమును చూచినచో 10 నెలలలో కీడు, మరణము కలుగును. కనుక తద్దోషపరిహారార్థము శాంతి జపము చేయవలెను.

† (విశేషాంశము—కాకులమైథునము చూచినచో ఆతఁడు చని పోయినాఁడని అత్తవారికి వార్తబంపినచో వారు యేడ్చుచు యీతని యింటికి వచ్చినచో దోషముపోవునని పెద్దలు చెప్పుదురు.)

క. కాకి తన తలను తన్నిన
‡ ప్రాకటముగ గార్యహాని । భయ మశుభంబున్
కాకులు గూళ్లను గట్టిన
చేకొని వఱపోను నిజము । శిఖనరసింహా. 247

తా. ఓ నరసింహస్వామీ! కాకి కాళ్లతో తన తలను తన్నిన యెడల కార్యహాని. కాకులు గూళ్లుకట్టుకొన్నచో వర్షములుకురియవు.

♦ † ‡ 246, 247 పద్యములు 3 ప్రతులలోలేవు. వావిళ్ల వారి దానిలో కలవు.

—:♦ భారద్వాజశకునము:—

క. † మిక్కిలి నడ్డము వడినను
నిక్కువు ఫలమబ్బు పోతు । నిజముగఁదీర్ప
నెక్కువ కష్టము నొందియుఁ
జిక్కులఁబడు మానవుండు । శిఖనరసింహా. 248

తా. ఓ నరసింహస్వామీ! భరద్వాజపక్షి అడ్డముగా నడచినచో మేలు, పోతుపిట్ట తీర్చిన యెడల కష్టము కలుగును.

క. నాతియు దీర్చిన శుభమగు
నాతియు మఱిపోతుఁగూడి । నయముగఁదీర్పన్,
ఖ్యాతిగ జయశుభలాభము
శ్రీతరుణీ హృద్విహార । శిఖనరసింహా. 249

తా. ఓ లక్ష్మీనాథా! నరసింహస్వామీ! ఆడపక్షి తీర్చినచో మేలు. ఆడపక్షి మగపక్షియు కలిసి తీర్చినచో జయము, శుభము, కలుగును.

క. ధరలో భారద్వాజము
కర మరుదుగఁ బసలపోతు । గాడందురయా
సిరులలరు పక్షి శకునము
సిరిగల సౌఖ్యంబు లలరు । శిఖనరసింహా. 250

తా. ఓ నరసింహస్వామీ! భారద్వాజపక్షిని "పసలపోఁతు పసల పోలుఁగాడు" అని చెప్పుదురు. ఇది సిరిగల పక్షి కావున దీని శకునము సౌఖ్యము.

♦ ఇది 8 ప్రతులలో కాకిశకునమునకు ముందే గలదు.

† మిక్కిలి నడ్డగ పరువిడ॥ పాఠాంతరము.

విశేషాంశములు:—ఇది నల్లగానుండును. పశువులమీద కూర్చుండును. దీనిని ఏట్రింతపిట్టందురు.

—: కబ్బపులుగు లేక సరస్వతిపులుగు శకునము :—

క. వాలాయము కబ్బపులుగు
నాలుగు జాములకుఁబల్కు । నయముగ ఫలముల్
మేలగు నెనిమిది దిక్కుల
శ్రీలోలా! చూడవలయు । శిఖనరసింహా. 251

తా. ఓ నరసింహస్వామీ! కబ్బపులుగు నాలుగు జాములలో ఎనిమిది దిక్కులందు పలుకు ఫలములను చూడవలయును.

క. మరణముఁ, జేటుఁ, బ్రియఁబును,
కర మరుదుగ వానభయము, । కలుగును శుభమున్
గరకరి తొలిజామున, సు
స్థిరమతి దిక్కురులఫలము । శిఖనరసింహా. 252

క † వాన, సిరి హెచ్చు, ఫల, మను
మానము, భూపతులశోక । మరి, రాడ్భయమున్
శోణిత దర్శ భీతియు,
‡ శ్రీనుత యామద్వయమున । శిఖనరసింహా. 253

క. భయమున్, కలహము, వానయు,
దయగల చుట్టాలరాక, । ధనమున్, శుభమున్,
ప్రియమగు, లాభములుఁల్లా
సి యగున్, యామత్రయంబు । శిఖనరసింహా. 254

---

† వాన సఫితత్సుఫలనుమ, వాన సరి హెచ్చు ఫలనుమ, అని 1-4 ప్రతులలో నున్నది. ‡ శ్రీమత అని 4వ ప్రతిలోనున్నది.

క. భోజన, మగ్ని భయంబును,
నాజియు, పగవారిచేటు, నతివృష్టి, మహా
తేజము, నష్టము, కష్టము,
శ్రీజయ నలుజాము ఫలము శిఖనరసింహా. 255

సూ:—పై నాలుగు పద్యములలో నాలుగు జాముల యందు ఎని
మిది దిక్కులకు ఫలములు చెప్పబడినవి. వాని నీక్రింది చక్ర
మున వ్రాసియున్నాను.

—: జా ము ల ది శా ఫ ల ము లు :—

జాములు, దిక్కు.	1వ జాము,	2వ జాము.	3వ జాము.	4వ జాము.
తూర్పు	మరణము	వర్షము	భయము	భోజనము
ఆగ్నేయము	కష్టము	సంపదయు	కలహము	అగ్నిభయము
దక్షిణము	ప్రియము	అతిశయము	వాన	యుద్ధము
నైరుతి	వర్షము	కార్యసాఫల్యము	బంధువులరాక	శత్రువులచేటు
పడమర	భయము	అనుమానము	ధనము	అతివృష్టి
వాయువ్యము	శుభము	రాజశోకము	శుభము	మహాతేజము
ఉత్తరము	సంతోషము	శత్రుభయము	వ్రయము	నష్టము
ఈశాన్యము	మంచిబుద్ధి	రక్తదర్శనము	సంతోషము	కష్టము

క. తన యిల్లును, తనయూరును,
తన తల్లియు, నెఱుఁగనపుడు తగకూడిఁబల్కన్
ధనలాభము, శుభ ఫలమగు
చినరౌూ బళగిరివిహార శిఖనరసింహా. 256

తా. ఓ నరసింహస్వామీ! తనయింటిలోఁగాని; తనయూరులో
గాని యుండనప్పుడు తనతల్లి యెఱుఁగ కుండినపుడు కుడిప్రక్కను కబ్బ
పులుగు కూసిన ధనలాభము శుభము కలుగును.

—: అవయవముల అదురుపాటు :—

ఈభాగము 3 ప్రతులలోను తొండ పాటు తరువాత నున్నది.

క. కుడిదిక్కు నదర శాంతం
బెడమ కణత మధ్యమందు । నెడనదు నెత్తిన్
గనుగొను మృష్టాన్నంబును,
చెడు కుడిచెంపదరెనేని । శిఖినరసింహా. 257

తా. ఓ నరసింహస్వామీ! కుడిదిక్కునం దదరునెడ శాంతి, ఎడమ కణతయందు నడినెత్తియందు నదిరినచో మృష్టాన్నభోజనము. కుడి చెంప అదిరినచో చేటు కలుగును.

క. రాజికము నెడమ చెంపను
రాజియగున్ నొసల కుడిచె । † వాభణంబుల్
రాజభయ మెడమ చెవియును
శ్రీజయ నిశ్చయము లివియ । శిఖినరసింహా. 258

తా. ఓ నరసింహస్వామీ! ఎడముచెంప అదరునేని రాచకార్యములు తటస్థించును. నొసలు అదరునేని రాచకార్యములు రాజీయగును. కుడిచెవియైనచో ఆభరణప్రాప్తి, ఎడమచెవి యైనచో జయము కలుగును.

క. ‡ కనుకుడి కొన దిగువ, వలన
యనము పయిన్నదరకీడు, । నటుకొనదిగువన్
గనుకీడుపైన మొదలెం
చిన మేలగు నెడమకన్ను । శిఖినరసింహా. 259

తా. ఓ నరసింహస్వామీ! కుడికన్ను కొన యందు దిగువను కన్నుపై నదిరినచో కీడు. మొదట నదిరినచో పైనము కలుగును.

† యతిభంగము.

‡ కను కుడి కొనకుం దిగవన పాఠాంతరము.

క. కానవ రక్తము గందురు
నాసిక యదరంగ రెండు ¹ నయనములదరన్
వాసి నమాఖ్యయు జగడము
చేసును పైపెదవి యదర ¹ శిఖనరసింహా. 260

తా. ఓ నరసింహస్వామీ! ముక్కదరునేని రక్తమును చూతురు. రెండు కండ్లదరునేని ప్రఖ్యాతిగలుగును. పైపెదవి యదరినచో కలహము కలుగును.

క. అడుగు పెదవి మృష్టాన్నము
కడులాభము గడ్డమదరఁ ¹ గా, ధనమబ్బున్
కుడిచెక్కి లెడమచెక్కిలి
చెడు చోరభయంబు లంద్రు ¹ శిఖనరసింహా. 261

తా. ఓ నరసింహస్వామీ! క్రిందిపెదవియదరినచో మృష్టాన్నము. గడ్డమైనచో మిక్కిలిలాభము. కుడిచెక్కిలియైనచో ధనలాభము. ఎడమచెక్కిలియైనచో చోరభయము కలుగును.

క. ‡ కుడి భుజమింతుల కౌగిలి
యెడమ భుజంబదర కీడు ¹ నిలపుత్రులకుఁ
గుడిప్రక్క నెడమ ప్రక్కన
చెడు నగ్నిభయంబు లంద్రు ¹ శిఖనరసింహా. 262

తా. ఓ నరసింహస్వామీ! కుడిభుజ మదరినచో స్త్రీలాభము. ఎడమ భుజమదరినచో పుత్రులకు కీడు. కుడి ప్రక్క యెడమప్రక్క యదరినచో అగ్నిభయము కలుగును.

---

‡ కుడిభుజ మింతులకగు శుభము. పాఠాంతరము ఇదే నిశ్చయించుకొన్నచో స్త్రీలకే వర్తించును.

క. ఉరమున్, జేతులు, మీఁజెయి
యఱచెయి వాహనము ధనము, । నఱచెయి సుతులున్
వరయూరు, నెడమ తొడయును,
† సిరిఁబడయును రాజభయము । శిఖనరసింహా. 263

తా. ఓ నరసింహస్వామీ! ఉరము, చేతులు, మీఁజేయి అఱ చేయి అదరు నెడల వాహనప్రాప్తి ధనప్రాప్తి. అఱచేయి మాత్ర మదరినచో పుత్రప్రాప్తి, కుడితొడ యదరినచో సంపదలు, ఎడమ తొడ యదరినచో రాజ భయము కలుగును.

క. మోకాళ్ళ నడుమ జాడ్యము,
గైకొను నాభరణమొట్టి । కాళ్ళదరినచో,
పైకాళ్ల ధాన్య లాభము,
చేకొను నరికాళ్ళ శుభము । శిఖనరసింహా. 264

తా. ఓ నరసింహస్వామీ! మోకాళ్ళదరినచో రోగము. కాళ్ళ మాత్రమదిరినచో ఆభరణప్రాప్తి. పైకాళ్ళదరినచో ధాన్యలాభము. అరికాళ్ళదరినచో శుభము కలుగును.

—:వైద్య విషయ శకునములు:—

క. ఏయెడ వైద్యుని బిలువగ,
పోయెడు వారలకు మంచి । పొలుపగు శకునం,
బాయత గతిఁగలిగినచో,
శ్రీయుత యారోగ్యమబ్బు । శిఖనరసింహా. 265

---

† శిరమునఁ బరరాజ భయము. 4 పాఠాంతరము ఇది సమంజసము కాదు.

నోటు:—1, 2, 4, ప్రతులలో ఈ పద్యము తరువాత పద్యములులేవు. కాని ౧ స్వరలక్షణము ౨ గౌరీపంచాంగము ౩ తుమ్ములక్షణము. ౪ ప్రయాణ దినము లకు వారశూలలు ౫ కరిదినములు ౬ రాహుకాలము, ౭ వజ్రయోగములు ఉన్నవి. 2 నెంబరుబుక్కులో ౬-౭ విషయములులేవు.

బ్రహ్మశ్రీ వావిళ్ళ రామస్వామిశాస్త్రులువారు ముద్రించిన ప్రతిలో పైవిషయములులేవు. కానియితరశకునములు 89 పద్యములలో చెప్పబడెను.

తా. ఓ నరసింహస్వామీ! వైద్యుని పిలుచుకొని వచ్చుటకు వెళ్లువారికి మంచి శకునము కలిగినచో రోగికి ఆరోగ్యము కలుగును.

క. రోగి కడకేగు వైద్యున
కోగుగ దుష్టమగు శకున । మొనఁగూడినచో,
బాగు కలుగ దిలరోగికి,
శ్రీగరుడ విహంగవాహ । శిఖినరసింహా. 266

తా. ఓ గరుడవాహనా! నరసింహస్వామీ! రోగిని చూచుటకు వైద్యుఁడు వెళ్లునపుడు; ఆతనికి చెడ్డశకునమయినచో రోగికి బాగు కలుగదు.

క. శునకములు రోగి వాకిట,
గొనకొని నఖములను నేల । గోకుచుఁ దుడువన్
చనురోగి యముని గీముకు,
చినయోబళగిరి విహార । శిఖినరసింహా. 267

తా. ఓ అహోబలగిరి యందు విహరించే నరసింహస్వామీ! కుక్కలు రోగివాకిట గోళ్ళతో భూమిని గోకుచు తుడుచు చున్నచో ఆరోగి త్వరలో చనిపోవును.

క. ఔషధము సేయునప్పుడు
♦ తోషము మది లేక చెడినఁ । తోడనె వైద్యం
‡ డాసించక నారోగిని,
శేషశయన విడువవలయు । శిఖినరసింహా. 268

తా. ఓ శేషశయనా! నరసింహస్వామీ! వైద్యుఁడు రోగినిమిత్తము మందును సిద్ధము చేయునప్పుడు తన మనస్సులో సంతోషము లేక విచారము కల్గినచో నారోగము కుదరదు. కావున అట్టి రోగిని విడువవలయును.

విశే.—♦ తోషము=సంతోషము. తత్సమ శబ్దము. ‡ ప్రాస సమ్మతముకాదు.

క. ప్రేఁకటియగు సతి, పతికిల
సోఁకఁగ తగదెట్టి వ్యాధి । సోకిన, నిడివై
ప్రాఁకఁగ తగదది యాపద
చేకొని మృతిఁగలుఁగఁ । జేయు శిఖనరసింహా. 269

తా. ఓ నరసింహస్వామీ! గర్భిణీస్త్రీ తన భర్త రోగిగానున్నప్పుడు వానిని తాఁకరాదు. అట్లు తాఁకినచో భర్తకు మరణము కలుగును.

క. నరులకు బలమగు రోగము
త్వరితంబుగఁ గుదిరెనేని । వడిగన్ మరలన్
దొరకొని చేటొన గూర్చును
చిరకాలముకైన మఱల । శిఖనరసింహా. 270

తా. ఓ నరసింహస్వామీ!మనుష్యులకు బలమగు రోగము ఔషధముపుచ్చుకొన్న వెంటనే కుదిరినచో మఱల ఆరోగమే వానికి త్వరలో వచ్చి కీడుచేయును.

క. రోగి తనయుండు భార్యయు
నోగుగ నేప్రొద్దు కలత । లొందుచు నున్నన్
రోగము కుదురదు చంపును
శ్రీగౌరీశనుతపాద । శిఖనరసింహా. 271

తా. ఓ గౌరీనాథునిచే నుతింపఁబడిన పదములు గల నరసింహస్వామీ! రోగియు వానిభార్యయు పుత్రుఁడును నిత్యము జగడమాడుచుండినచో; ఆరోగము కుదురదు.

క. ఈరోగి యింక బ్రతుకఁడు
మారకమే; కలుగుననుచు । మరిమరి జనముల్
పౌరులు వాదుక చేసినఁ
జేరును యమసదనమునకు । శిఖనరసింహా. 272

తా. ఓ నరసింహస్వామీ! ఈరోగి యిఁక బ్రతుకడని జనులు చెప్పుకొనినచో ఆరోగి బ్రతుకడు.

క. వైద్యునిపై విశ్వాసము,
వైద్యుం డిడునట్టిమందు । పై విశ్వాసం
బద్యతనంబుగ కలిగిన
♦ సిద్ధంబారోగ్య ఫలము । శిఖనరసింహా. 273

తా. ఓ నరసింహస్వామీ! వైద్యుని యందును, ఆతఁడిచ్చు మందు నందును విశ్వాసము కలిగినచో ఆరోగ్యము కలుగును.

క. చీటికి మాటికి వైద్యుని,
పాటింపక బిలుచునట్టి । వ్యాధిగ్రస్తుల్
చేటొందుట సిద్ధంబిల
చేటుగ బడయుంగవచ్చు । శిఖనరసింహా. 274

తా. ఓ నరసింహస్వామీ! వైద్యుని పదేపదే పిలిచినచో ఆరోగ్యము కలుగనేరదు.

క. భీషణముగ వైద్యునిపై
రోషావేశమునరోగి । రూక్షోక్తులచే
దూషించి పల్కుచుండిన
శేషశయన! రోగిచచ్చు । శిఖనరసింహా. 275

తా. ఓ శేషశయనా! నరసింహస్వామీ! రోగివైద్యునిపై కోపముతో కఠినముగా దూషించుచుండినచో మరణించును.

క. ఇల దీర్ఘరోగి కెవ్వడు
కలియుంబడి కుశ్కుతరిమి । కరిచిన యటులన్
కలఁగనిరోమేని, మరణము
శిలశాసన మగుచునుండు । శిఖనరసింహా. 276

♦ ప్రాస తప్పుగానున్నది.

తా. ఓ నరసింహస్వామీ! దీర్ఘరోగియైయున్న వానిని స్వప్నమునందు కుక్కతరిమి కఱచినట్లు కలవచ్చెనేని తప్పక మరణము కలుగును.

క. రోగులు స్వప్నంబులలో
నేగతి జాబులను చదివి । రేని, నిజముగా
వేగముగ యముని గాంతురు
శ్రీగౌరీశనుతపాద । శిఖనరసింహా. 277

తా. ఈశ్వరునిచే పొగడబడిన పదములు గల నరసింహస్వామీ! రోగులు ఉత్తరములు చదివినట్లు కలఁగాంచినచో మరణింతురు.

—: ప్రాణి ప్రభృతి శకునములు :—

క. సాలెపురు గొండలిమీఁదను
చేలముపైఁ బ్రాకెనేని । శీఘ్రంబుననే
చేలములు క్రొత్త వచ్చును,
శ్రీలలనా హృద్విహార । శిఖనరసింహా. 278

తా. ఓలక్ష్మీమనోనాయకా! నరసింహస్వామీ! సాలెపురుగు శరీరము మీఁదను; బట్టలమీఁదను ప్రాకిన యెడల త్వరలో క్రొత్తవస్త్రములు లభించును.

క. బరిణ పురుగులును కప్పలు
స్థిరమగు జలపక్షి రొదలు । చీమలబారుల్
కరమరుదుగ బహుళంబుగ
సిరి మగఁడా! కాంచవృష్టి । శిఖనరసింహా. 279

తా. ఓలక్ష్మీనాథా! నరసింహస్వామీ! బరిణపురుగులు; కప్పలు; జలపక్షులధ్వనులు, చీమలబారు తరుచుగాఁ గనబడుచున్నచో ఎక్కువవానలుకలుగును.

క. గుడి గల యఖండ మారిన
వడిసున్నపు కుండ నేల । బడి పగిలినచో
వడివడి దొంగలు వత్తురు,
చెడు గగపడుచుండు వేగ । శిఖనరసింహా. 280

తా. ఓ నరసింహస్వామీ! దేవాలయములో నుండు అఖండదీప మారిపోయినను, సున్నపుకుండ పడి పగిలిపోయినను దొంగలు వత్తురు.

క. బాలుర వాకిట గడపన్
ప్రేలుచు మూత్రించి నేల । వెస నలికినచో
మేలగు చుట్టాల్వత్తురు.
శీలంబగు భుక్తివేళ । శిఖనరసింహా. 281

తా. ఓ నరసింహస్వామీ! చిన్నపిల్లలు గడపమీఁద నుండి మాట్లాడుచు మూత్రము విసర్జించి నేల మీఁద అలికినచో భోజనవేళకు బంధువులువత్తురు.

క. మేనునఁ గల వస్త్రంబును,
ప్రానటు తగులుకొని లాగ । ప్రాన్పులియందున్
తేలు నొక విశేషంబట
శ్రీలోలా చిత్రమిద్ది । శిఖనరసింహా. 282

తా. ఓ లక్ష్మీనరసింహస్వామీ! ప్రయాణమై పోవునపుడు తన బట్ట చెట్టునకు తగిలికొని లాగిన ప్రాన్పడఁ జేసినచో అచట ఒక వింతకనబడును.

క. బాలకులు మన్నుఁ దిన్నను
చాలా ధరలెక్కు వగును । సరిధాన్యములకున్
ఆలాగు గడ్డిఁ గఱచిన
శీలత పశువులకు హాని । శిఖనరసింహా. 283

తా. ఓనరసింహస్వామీ! బాలురుమంటిని తినినయెడల ధాన్యము లకు ధరలు హెచ్చును. గడ్డిని తినినయెడల పశువులకు హానికలుగును.

క. పాప లేనట్టి యుయ్యెల
నూపిన, శిశువునకుఁ గడుపు । నొప్పిజనించున్
పావను గర్భిణి సోకిన
శిశువతి కృశియించు పాప । శిఖనరసింహా. 284

తా. ఓ లక్ష్మీనరసింహస్వామీ! శిశువు లేకుండ ఉయ్యెల నూపిన చో శిశువునకు కడుపునొప్పి కలుగును. శిశువును గర్భిణీస్త్రీ తాకిన చో ఆశిశువు కృశించును.

క. శిశు బ్రహ్మ రంధ్రమందున
† కొన చను సోకంగమాత । కును నుడికలుగున్
‡ వెస మాత కాలి పాంసువు
శిశు సోకిన కడుపు శూల । శిఖనరసింహా. 285

తా. ఓ నరసింహస్వామీ! శిశువు బ్రహ్మరంధ్రమునందు తల్లి చనుమొన తగిలినచో తల్లికి చిక్కులు కలుగును. తల్లియొక్క కాలి దుమ్ము శిశువునకు సోకినచో గర్భశూల కలుగును.

క. గోరు వయి తెల్ల చుక్కలు
బారిన క్రాల్గంటులకును । బహువేగముగా
కోరిన ♦ వేఁకటి కలుగును
శ్రీరమణి హృదాబ్జభృంగ । శిఖనరసింహా. 286

తా. ఓ లక్ష్మీదేవి మనోవల్లభా! నరసింహస్వామీ! స్త్రీలకు గోళ్ల వయిన తెల్లని చుక్కలు కనబడినయెడల త్వరలో కోరిన గర్భము నిలుచును.

---

† ‡ ప్రాసలు సరియైనవి కావు.

♦ ప్రేఁకటి రూపాంతరము.

12

క. బోరగిల ఓళ్లు బడుటయు,
నారయు ఓళ్ల కును తూటు । లడుగునబడినన్
వారక తిరుగలి పగిలిన,
చేమున్ § కొడి ఇఱుగకీడు । శిఖనరసింహా. 287

తా. ఓనరసింహస్వామీ! ఓళ్లుబోరగిలపడినను ఓళ్ల డుగునరంధ్రములు పడినను తిరుగలి పగిలినను దీపపుశిఖ విఱిగినను కీడుకలుగును.

క. కుడి కాలడుగున జిలగొన
వడి చుట్టాల్వత్తు, రెడమ । పైపున కలుగన్
తడవుగ ప్రయాణమబ్బును,
చెడుగిట్లతి వలకు గలుగ । శిఖనరసింహా. 288

తా. ఓ నరసింహస్వామీ! కుడికాలు అడుగున జిలపుట్టినచో బంధువులు వత్తురు. ఎడమ అఱికాలులో జిల కలిగినచో ఆలస్యముగా ప్రయాణము కలుగును. ఇట్లు స్త్రీలకు జరిగిన యెడల కీడు కలుగును.

క. ఘన కార్యా లోచనములు,
పని బడి శుభ కార్యములకు । ప్రారంభములన్
కన కన గాడిద కూసిన
చినఓబళ గిరివిహార । శిఖనరసింహా. 289

తా. ఓ అహోబిల పర్వతమందు విహారించే నరసింహస్వామీ! గొప్ప పనులను గురించి ఆలోచించు నప్పుడును, శుభకార్యముల ప్రారంభము లందును గాడిద కూసిన యెడల శుభమగును.

క. తనగోవు, యెద్దు, చిలుకయు,
శునకము, గుఱ్ఱంబుగనుల । సోనసోనసీరున్
గొనకొని విడిచిన చేటగు
చినఓబళగిరి విహార । శిఖనరసింహా. 290

§ కొడి=దీపపుశిఖ తత్సమశబ్దము.

తా. ఓ అహోబిల పర్వతమందు విహరించే నరసింహస్వామీ! తాము పెంచుచున్నట్టి ఆవు, ఎద్దు, చిలుక, కుక్క, గుఱ్ఱము, ఇవి కండ్లనుండి నీరు సాటసాట కార్చినచో కీడు కలుగును.

క. గేహంపా వరణమునన్,
గేహో సరి తలమునందు, । గీమునన్వైనన్,
"హూహూ" యని గూ బరచిన,
శ్రీహృదయ విహార! కీడు, । శిఖనరసింహా. 291

తా. శ్రీదేవీ హృదయమందు విహరించే నరసింహస్వామీ! తన యింటి యావరణములోఁ గాని, యింటి పై భాగమునఁగాని, ఇంట్లోగాని, "హూ. హూ" అని గుడ్లగూబ అరచినచో కీడు.

క. కాపురముండెడు నింటన్,
మేపారఁగ తేనె తెట్టె । యిల బెట్టినచో
కాపురము చెడును; కాలును
శ్రీపతి యాగృహము వేగ । శిఖనరసింహా. 292

తా. ఓ లక్ష్మీపతీ! నరసింహస్వామీ! కాపురమున్న యింటిలో తేనెటీగలు పట్టుపెట్టినచో సంసారము చెడును. త్వరలో ఆగృహము కాలిపోవును.

క. కానఁగ రాముని హస్తము,
† శ్వాన ఛత్రంబు లిండ్ల । జనియించినచో
మానవలె నాగృహంబుల,
శ్రీనిలయా! చేటు కలుగు । శిఖనరసింహా. 293

తా. ఓ లక్ష్మీనిలయా! నరసింహస్వామీ! ఇండ్లలో రాముని చేయి (మొండిచేయి) కుక్క గొడుగులు మొలిచినయెడల ఆయిండ్లు వదిలివేయవలయును. లేనియెడల చేటు కలుగును.

(శాంతి చేసుకొనవలెను. గ్రంథాంతరము.)

† గణము తప్పినది.

క. సున్నంబు పసుపునైనను,
పన్నగ నాయింటి నేల పై బుడతలు, వే
గ్రన్నన చల్లుచునుండిన
చిన్నా బళగిరిశ! ఋణము శిఖనరసింహా. 294

తా. ఓ అహోబిలగిరీశా! నరసింహాస్వామీ! పిల్లలు సున్నము, పసుపు, ఇంటి నేలపై జల్లుచుండినచో; ఆయింటియందుండు వారికి ఋణబాధ కలుగును.

క. † రాపుఁగృకలాస నలికిరి,
యేపున నెవరింటిమీఁద కెగ బ్రాకెడినో
ఆపురుషుఁడు, మాసద్వయి
శ్రీపతి! మోసంబు జెందు శిఖనరసింహా. 295

తా. ఓ లక్ష్మీనృసింహాస్వామీ! ఊసరవెల్లి, నలికండ్లపాము, రాపులుగు ఎవరింటిమీఁద కెగఁబ్రాకునో; ఆయింటి యజమాని రెండు నెలలో ప్రమాదముచెందును.

క. ఎవనింట నల్లు లెక్కువో
భువి లాభము తగ్గుచుండు, మూషకములు నె
క్కువమైన భోజనంబున
శివనుత యభివృద్ధి కలుగు శిఖనరసింహా. 296

తా. ఓ శివునిచే పొగడఁబడిన నరసింహాస్వామీ! ఇంటియందు నల్లు లెక్కువగు చున్నవారికి లాభము తగ్గును. ఎలుకలు ఎక్కువగు చున్నవారికి భోజన మందభివృద్ధి కలుగును.

† విశే:—రాపు=రాపులుగు = కంకము! కృకలాస= ఊసరవెల్లి, నలికిరి=నలికండ్లపాము.

—: స ర్వ జ నా వ శ్య క ము లు :—

క. దారు పనులందు పాదుక
లారయ, పీటలకు మంచ । మం దలములకున్
తీరగు ♦ మేజాల్, బెంచీల్,
చీరున్ ప్రతిజిహ్వ కీడు । శిఖనరసింహా. 297

తా. ఓ నరసింహస్వామీ! పాదుకలు, పీటలు, మంచములు, పాలకీలు, మేజాబల్లలు, బెంచీలు చేయుటకు ఎదురు నాలుకలుగల కఱ్ఱలు పనికి రావు.

క. మొలగట్టిన దోవతి, చెరు
గలయుచు ద్రొక్కుచును పయన । మైనట్టయినన్
కలహంబుఁ గార్యహానియు
చెలువు సెడున్ జనుల కెపుడు । శిఖనరసింహా. 298

తా. ఓ నరసింహస్వామీ! కట్టుకొనిన వస్త్రము యొక్క చెఱఁగును త్రొక్కుచు ప్రయాణమయిన యెడల కలహము, కార్యహాని, అందహీనము కలుఁగును.

క. పదునెనిమిది, మూఁ, డెనిమిది
పదు మూఁడవ, దినములందు । పనులెయ్యవియున్
మొదలిడఁగరాదు, చెడునవి,
చెదరున్ తీన్ తేర యనఁగ । శిఖనరసింహా. 299

తా. ఓ నరసింహస్వామీ! 18, 3,8, 13, దినములలో యేపనియును ప్రారంభించరాదు. ప్రారంభించినచో తీన్ తేరగా చెడిపోవును.

♦ మేజాలు బెంచీలు అన్యభాషా పదములు.

క. ఎనిమిది, పదమూఁడును, పదు
నెనిమిది, మూ, డ్దినములందు । నెవ్వనిజనిరో,
కొనసాగు నతఁడు, పని చే
సిన నాదినములను, మేలు । శిఖనరసింహా. 300

తా. ఓ నరసింహస్వామీ! 8, 13, 18, 3 దినములందు జన్మిం
చిన వాఁడాదినములందే కార్యము చేసినను అభ్యంతరము లేకుండ
నెఱవేరును.

—: అవశకున శాంతి :—

క. ఏకార్యము తలపెట్టిన,
నాకట నవశకునమైన । నకార్యంబున్
పోకక విడుచుటయే తగు
శ్రీకర, దాని కది శాంతి । శిఖనరసింహా. 301

తా. ఓ నరసింహస్వామీ! ఏపనికైన చేయఁబూనినపుడు, అవశ
కునమైనచో, ఆకార్యమును విడుచుటయే దాని కది శాంతి యగును.

క. అవని నే పనుల కాదిని,
నవశకునంబైన వెనుక । కరిగి పదములన్
కవకడిగి దేవునెంచుచు,
శివనుత యత్నించు మటుల । శిఖనరసింహా. 302

తా. ఓ మహేశ్వరవినుతా! నరసింహస్వామీ! ఏపనికైన ప్రారం
భమున అవశకునము అయినచో వెనుకకు పోయి పాదప్రక్షాళనము
చేసి దేవుని ధ్యానించి మరల ప్రారంభింపవలయును.

క. స్మృతి శ్రుతి మతముల నమ్మక
మతికిన వారలకె సఫల । మగు శకునంబున్
శ్రుతి లేని వారి కవి వృథ
శ్రిత శతమఖముఖ్యపాల । శిఖినరసింహా. 303

తా. ఓ శ్రిత శతమఖముఖ్యపాల శిఖినరసింహమూర్తీ! స్మృతి శ్రుతులయందు నమ్మక మున్నవారికీ శకునములు సఫలమగును. శాస్త్ర నమ్మకము లేని వారికి ఫలించవు. ‡

స్వరలక్షణము.

(ఇక్కడనుండి కడవరకును ప్రాతప్రతులలో నున్నది.)

శ్లో. నాసాదక్షిణ భాగజాత పవనస్సూరాఖ్య నాడీశుభా
సంగ్రామవ్యవహార, మైథున భయస్నానాన్న భంగార్తిషు
నాద్యన్యాశశిన శుభైవ గమనాలంకార ప్రాణిగ్రహే
క్షేత్రాదేషు యదంశ వాయుచలనం తత్పాద పూర్వంవ్రజేత్.

తా. ముక్కుయొక్క కుడిప్రక్కఁ బుట్టిన వాయువు సూర్యనాడి యని పేరు. అది అయిదు ఘడియలు సంచరించును. యుద్ధమునకుఁ బోవునపుడు వ్యవహారములకు బోవునపుడు గర్భాదాన మందును భయపడు సమయమందును మంగళస్నానమునకు బోవునపుడు భోజన కాలమందును, అపజయము తటస్థించు నపుడును బాధలు సంభవించు నపుడును ఆవాయువు శుభప్రదము. ముక్కుయొక్క యెడమవైపునఁ బుట్టిన వాయువు చంద్రనాడి యనబడును. అది అయిదు ఘడియలు

‡ దీనితరువాత మరల తొందపాటు తిరిగివేసి ఉన్నది.

సంచరించును. ప్రయాణము లందును, ఆభరణములు ధరించుకొనఁ బోవునపుడును, వివాహకాలమందును, చేనుదున్నఁబోవు నపుడును, ఇల్లుగట్టఁబోవు నపుడును వనములు వేయఁ బోవునపుడును, ఆవాయువు శుభప్రదము.

కుడిముక్కున వాయువు వచ్చునపుడు కుడి కాలును; ఎడమ ముక్కున వాయువు వచ్చునపుడు యెడమకాలును ముందుగా నుండి నడువ వలెను. యుద్ధము మొదలైన కార్యములకు, కుడికాలును, ప్రయాణము మొదలగు కార్యములకు యెడమ కాలును ముందుగా నుండి నడువవలెను.

—: గౌ రీ పం చాం గ ము :—

గౌరీ పంచాంగములోఁ జెప్పియుండు ముహూర్తముల ప్రకారము తాము తలచిన కార్యములకుఁ బోయిన ఫలము లొందుదురని ఋషులు చెప్పియున్నారు. ముహూర్తము 1కి మూడు ముప్పాతిక ఘడియలు అనగా $1\frac{1}{2}$ గంటలకాలము. పగలు రాత్రులు ప్రమాణములను 8చే భాగింపఁగా ముహూర్త కాలమగును.

♦ సదరు ముహూర్త కాలములను, ఆదినము వారాధిపతి మొదలు, రవి, కుజ, గురు, బుధ, శుక్ర, శని, చంద్ర, రాహువులు క్రమముగా 8 కాలములకు అధిపతులు. పాపగ్రహాది పత్యకాలములు శుభకార్యములు వర్జింపతగినవి. రాహుకాలము, మిక్కిలి వర్జనీయము.

♦ ఈవిషయ మితరగ్రంధములనుండి క్రోడీకరించి చేర్చితిని.

—: పగటి ముహూర్తములు :—

నం	ప్రమాణం	ఆది	సోమ	మంగళ	బుధ	లక్ష్మి	శుక్ర	శని
1	౩¾	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2	౭½	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3	౧౧¼	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4	౧౫	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహ	ఉద్యో
5	౧౮¾	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
6	౨౨½	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
7	౨౬¼	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
8	౩౦	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

—: రాత్రి ముహూర్తములు :—

నం	ప్రమాణం	ఆది	సోమ	మంగళ	బుధ	లక్ష్మి	శుక్ర	శని
1	౩¾	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
2	౭½	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	౧౧¼	జ్వరం	ఉద్యో	కలహ	విషం	కలహ	కలహ	శుభం
4	౧౫	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
5	౧౮¾	కలహ	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహ
6	౨౨½	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7	౨౬¼	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
8	౩౦	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

—: తుమ్ము లక్షణము: —

తనకు నెదుట యేదిక్కునుండి తుమ్ముచున్నాడో ఆ యాదిక్కులకు వార క్రమ జాములతో వివరించే ఫలం.

	వా.జా	తూర్పు	ఆగ్నేయం	దక్షిణం	నైరుతి	పడమర	వాయువ్యం	ఉత్తరం	ఈశాన్యము
ఆదివారము	1	మంచిది	మధ్యము	బంధువులువత్తురు	మంచిది	వ్యాధి	సజ్జనులసంభాషణ	భాగ్యంకలు॥	కన్యలువత్తురు
	2	మంచిది	మధ్యం	మంచిది	చిక్కులు	సుఖం	అర్థనాశనం	సజ్జనాగమనం	బంధువులువత్తురు
	3	వర్షంకురుచును	మధ్యము	ఉత్తమం	శ్రమ	భాగ్యంవచ్చును	మరణం	ఎరిగినవా॥వత్తు	అర్థనాశనం
	4	మంచిది	ప్రయాణం	మధ్యమం	వ్యసనం	బంధువులురాక	మరణం	అర్థనాశనం	చిక్కులు
సోమవారము	1	మంచిది	చిక్కులు	చెడ్డసొమ్ముచేకూడుట	వ్యసనం	సుఖం	మరణం	అర్థనాశనం	బంధువులురాక
	2	మధ్యమం	సుఖం	కష్టం	అయినవా॥వత్తు	అర్థనాశనం	మంచిది	మరణం	బంధువులురాక
	3	మంచిది	మధ్యమం	సుఖం	సజ్జనాగమనం	అర్థనాశనం	మంచిది	లాభం	బంధుదర్శనం
	4	మరణం	మంచిది	జయం	చిక్కులు	సుఖం	ఉత్తమం	అయినవా॥వత్తు	మంచిది.
మంగళవారము	1	ఉత్తమం	మధ్యము	స్త్రీలురావడం	శ్రమ	సుఖం	మరణం	లాభం	అర్థనాశనం
	2	తన్నుసరిం॥రాక	జయం	మధ్యము	రక్తముచూచును	అధికలాభం	వర్షనాశనం	సుఖం	కలహము
	3	మరణము	ఉత్తమం	స్త్రీలురాక	చిక్కులు	జయం	అర్థనాశనం	అనుసరించిన॥వా॥వత్తు	రక్తముచూచును
	4	చిక్కులు	ఉత్తమం	మధ్యమం	స్త్రీలరాక	అర్థనాశనం	మంచిది	మరణం	కష్టము.

బుధవారము	1	మంచిది	మధ్యమం	మంచిది	మరణం	సుఖం	వ్యాధి	మరణం	చెరుపు
	2	అర్ధనాశనం	చిక్కులు	రక్తముచూచును	మంచిది	భయం	సుఖం	వర్షనాశనం	భాగ్యమువచ్చును
	3	అనుస॥వా॥వత్తు	మధ్యమం	చెడ్డసొమ్ముచేరును	అర్ధనాశన	భయం	మంచిది	మంచిది	చిక్కులు
	4	మరణం	శుభవా॥వచ్చు	క్రోధము	సుఖం	వర్షముకురుచును	చిక్కులు	ఎరిగినవా॥వత్తు	మధ్యమం
గురువారము	1	ఉత్తమం	మధ్యమం	సజ్జనులరాక	చిక్కులు	లాభము	మరణం	శుభవార్త	మరణము
	2	లాభం	మంచిది	మరణము	కన్యలరాక	మధ్యమము	అనుస॥వా॥వత్తురు	మరణం	శుభవార్త
	3	లాభం	మరణము	సుఖము	మధ్యమము	ఎరిగిన॥వా॥వత్తు	గ్రామలాభం	భాగ్యమువచ్చు	మరణము
	4	మరణం	లాభం	శుభవార్త	సుఖం	అనుస॥వా॥వత్తు	మంచిది	విశేషలాభం	మధ్యం
శుక్రవారము	1	కన్యప॥రాక	మంచిది	భీతి	భీతి	అనుస॥వా॥వత్తు	మంచిది	విశేషలాభం	మధ్యమము
	2	మధ్యమం	మధ్యమం	చిక్కులు	మంచిది	అనుస॥వా॥వత్తు	సుఖం	వర్షించును	అర్ధనాశనము
	3	శుభవార్త	ఉత్తమము	చిక్కులు	విశేషఫలము	సుఖము	లాభము	అర్ధనాశము	అర్ధనాశనము
	4	చిక్కులు	సుఖము	మధ్యమము	మరణము	విశేషధనము	వర్షముకురియును	రక్తముచూచును	స్నేహప్రీతి
శనివారము	1	శుభవార్త	చిక్కులు	బంధువులువత్తురు	వి॥మ॥భూ॥గ	మరణము	శుభము	బంధువులువత్తు	మరణము
	2	శుభవార్త	శుభము	స్త్రీలువత్తురు	మరణము	ధనలాభము	మంచిది	అనుస॥వా॥వత్తు	విశేషలాభము
	3	మంచిది	సుఖము	అర్ధనాశనము	చిక్కులు	వ్యసనప్రాప్తి	అనుసరించినవా॥వత్తు	సజ్జనాగమన	కన్యపడుచులను జూ॥
	4	ఉత్తమము	కీడు	మధ్యమము	అనుస॥వా॥వత్తు	విశేషలాభము	దేవతాదర్శనము	పుత్రోత్పత్తి	సుఖము

ఈతుమ్ముల లక్షణం అన్ని ప్రతులలోను వారములు జాములు దిక్కులు వరుసగా వ్రాసియుండెను. సూక్ష్మముగా తెలియుటకై ఈచక్రమున అభావములనే పొందుపరచితిని.

—: ప్రయాణ దినముల వారశూలలు :—

శ్లో॥ అంగార పూర్వే గమనేచ లాభం। సోమేశ నిర్దక్షిణ మర్థలాభం।
బుధాగురౌ పశ్చిమకార్యసిద్ధి। రవౌభృగౌచోత్తరధాన్యలాభం।

శ్లో॥ నపూర్వేశని సోమేచ। నగురుర్దక్షిణ స్తథా।
నపశ్చాద్భాను శుక్రేచ నోత్తరే బుధమంగళే॥

తా. తూర్పునకు మంగళవారము లాభం. దక్షిణమునకు సోమ శనివారములు ధనలాభం. పడమరకు బుధ, గురువారములు కార్యసిద్ధి. ఉత్తరమునకు ఆది, శుక్రవారములు ధాన్యలాభము.

వారశూలలు:—తూర్పునకు శని సోమవారములు, దక్షిణమునకు గురువారము, పడమరకు ఆది శుక్రవారములు, ఉత్తరమునకు మంగళ బుధవారములు.

♦ —: కరిదినములు (కరినాళ్లు) :—

చిత్రినెల ౬-౧౫, వైయ్యాశి ౧-౬-౧౦, ఆని ౧-౬, ఆడి ౨-౧౧-౨౦, ఆవణి ౨-౧౬-౨౮, పెరటాశి ౧౬-౨౯, అల్పిశి ౬-౨౦, కార్తికి ౧-౧౦-౧౭, మార్గళి ౬-౯-౧౧, తై ౧-౨-౩-౧౧-౧౭, మాశి ౧౭-౧౬-౧౦, పంగుని ౬-౧౫-౧౬.

సూచన:—మూలగ్రంథములలో పై ప్రమాణములు సరిగా లేకుంటచే ప్రస్తుతము వాడుకలో నున్న విధముగా సరిజేసితిని. ఇందులోని తేదీలయొక్క పగలు శుభకార్యములందు వర్జింపవలెను. ఇది ద్రావిడాచారమతము. కరిదినములనే మాసత్యాజ్యములని పేరు.

* రాహుకాలము					గుళికకాలము
వారము	గడియలు		ఘంటలు		గడియలు
	మొదలు-వరకు		మొదలు-వరకు		
ఆదివారము	౨౬౹	౩౦	4½	6	26¼ మీాద 3¾
సోమవారము	౩౻	౭౺	7½	9	22½ ,,
మంగళవారము	౨౨౺	౨౬౹	3	4½	18¾ ,,
బుధవారము	౧౫	౧౮౻	12	1½	15 ,,
గురువారము	౧౮౻	౨౨౺	1½	3	11¼ ,,
శుక్రవారము	౧౧౹	౧౫	10½	12	7½ ,,
శనివారము	౭౺	౧౧౹	9	10½	3¾ ,,

$ రాహుకాలములో శుభకార్యములు. గుళికకాలములో తద్వ్యతిరిక్తకార్యములు చేయగూడదు. సదరు కాలములు 3¾ గడియలు (అనగా ఘ 1-30 ని) ఉండును.

శ్లో॥ ఉదయాదుత్తరంగచ్ఛే, దస్తమానే చదక్షిణే।
మధ్యాహ్నే పూర్వయాత్రయా, మర్ధరాత్రౌ తుపశ్చిమే।
తిధిర్నచ నక్షత్రంన లగ్నం నతు చంద్రమాత్।
వజ్రయోగప్రయాణేన, కార్యసిద్ధి ఫలంలభేత్॥

* రాహుకాలమును పైశ్లోకమును 2వ ప్రతిలో లేవు.

సూచన:—రాహుకాల మొక్కటే యుండగా గుళిక కాలమును చేర్చి వాట్ల నుపయోగ విధముగా మార్చి కూర్చితిని.

$ ఈవిషయము ఇతరగ్రంథముల నుండి క్రోడీకరించితిని.

శి ఖి న ర సిం హ శ త క ము
తా త్ప ర్య స హి త ము
సం పూ ర్ణ ము.
శ్రీ శ్రీ శ్రీ.

రామమోహనప్రెస్, రాజమండ్రి:—1936.

జాతకమార్తాండము.

గ్రంథకర్త:—ఆకెళ్ల వెంకటశాస్త్రిగారు.

మొదటిభాగము.

జ్యోతిషమందు యేమియు ప్రవేశము లేనివారికి యీ మొదటిభాగము చాలా ఉపయోగించును. దీనియందు రాశిచక్రము, అంశచక్రము తయారుచేయువిధము లగ్ననిర్ణయము జేయువిధము, జననకాలదశాశేషము గనుగొనువిధము, పగలురాత్రి, ప్రొద్దుకట్టువిధము గ్రహములయొక్క, రాసులయొక్క సంజ్ఞాధ్యాయము, జాతకుని యొక్క ఆయుర్భాగ్యములు సంతానము మొదలగు ద్వాదశభావఫలములను సులభముగా యెవరికివారు తెలిసికొనువిధము, మహాదశ అంతర్దశవిదశలను గనుగొనువిధము యివి అన్నియు దీనియందు ఉదాహరణములతో వ్రాయబడినవి. ఇది సర్వజనులకు ఉపయోగించును. వెల రు 1—8—0.

జాతకమార్తాండము:—రెండవభాగము.

దీనియందు ద్వాదశభావఫలములు ప్రమాణశ్లోకములతో మిక్కిలి వివరముగా వ్రాయబడినవి. లగ్నస్ఫుటము, గ్రహస్ఫుటము, భావస్ఫుటము అష్టకవర్గు యెవరికి వారు సులభముగా తయారుజేసుకొనుపద్ధతి అంతయు ఉదాహరణపూర్వకముగా దీనియందు వ్రాయబడినది. యే మహాదశలో యే అంతర్దశలో యేయేఫలములు జరుగునో ఆవివరమంతయు ప్రమాణశ్లోకములతో తెనుగు అర్థముతో సంపూర్ణముగా వ్రాయబడినవి. ఈగ్రంథముయొక్క విలువ వర్ణనాతీతమని మీకే బోధపడగలదు.

వెల రు 1—8—0.

జాతకమార్తాండము:—మూడవభాగము.

దీనియందు యేలగ్నమునకు యేగ్రహము యెక్కడనుండిన యేయేఫలముల నిచ్చునో ఆవివరమంతయు మేషలగ్నము మొదలుకొని మీనలగ్నము ఆఖరువరకు 12 లగ్నములకు యావత్తుఫలములు సంపూర్ణముగా శ్లోకార్థములతో వ్రాయబడినవి. కొలదిప్రతులుమాత్రమే గలవు. త్వరపడుడు. వెల రు 2—0—0.

షరా:—యీపైన ఉదహరింపబడిన జాతకమార్తాండము 3 భాగములు చదివినవారికి యీశాస్త్రమందు సంపూర్ణప్రవేశము కలుగునని వేనవేలు మాకుయిచ్చిన యోగ్యతాపత్రములె సాక్ష్యములు.

ఆంధ్ర జాతకతత్వము.

గ్రంథకర్త:—ఆకెళ్ల వెంకటశాస్త్రిగారు.

సూత్రములు:—1, 2 భాగములు.

ఈగ్రంథము పూర్వకాలమునందు శ్రీమహాదేవదైవజ్ఞునిచే సంస్కృతభాషలో వ్రాయబడినది. 80, 40 ప్రాచీన జ్యోతిషగ్రంథములయొక్క ముఖ్యాభిప్రాయము లను సమీకరణముచేసి యీమహనీయుడు సూత్రముల పూర్వకముగా యీగ్రంథము రచియించి యుండెను. ద్వాదశభావఫలములను అనేక విశేషాంశములతో సూత్ర పూర్వకముగా వీటియందు సవిస్తరముగా వ్రాయబడినవి. అన్నిగ్రంథములలోను యిది చాలా గొప్ప గ్రంథమగుటచే లోకోపకారముకొరకు అసూత్రములన్నియు తెలుగుభాషలో వ్రాసి ప్రతిసూత్రమునకు తెలుగున అర్థము వ్రాయబడెను. మొత్తము 2100 సూత్రము లుండుటచే నిది రెండుభాగములుగా విడదీసి వేరు వేరుగా అచ్చు వేయించి యున్నాను. యీ 2 భాగములను పూర్తిగా 1, 2, సార్లు చదివినయెడల 80, 40 జ్యోతిషగ్రంథములయొక్క సారమును గ్రహించునట్టి శక్తికలుగును. ఈగ్రంథములు సంస్కృతభాషలో సుమారు ఒకలక్షవరకు ఖర్చుపడినవి.

మొదటి భాగము వెల 1—8—0.

రెండవ భాగము ,, 1—8—0.

జ్యోతిష ప్రథమబోధిని.

గ్రంథకర్త:—ఆకెళ్ల వెంకటశాస్త్రిగారు.

ఈచిన్నపుస్తకమును ఒకవారమురోజులు చదివిన ప్రతివారును వారివారి జాతకచక్రములను చేతపుచ్చుకొని అభ్యాసము చేసినయెడల జ్యోతిషమునకు కావల సిన విషయములన్నియు ఒక వారంరోజులలో పూర్తిగా తెలియును. కేవలము జ్యోతిషమందు ప్రవేశములేనివారికే ఉపయోగము నిమిత్తము యీపుస్తకము వ్రాయ బడినది. కనుక అట్టివారు దీనిని జదివి దీనియుపయోగములను దెలిసికొందురని నమ్ముచున్నాను. ఎవరిదేశమందు ఏచక్రము వాడబడుచున్నదో అచక్రమును బట్టి అభ్యాసము చేసినయెడల దీనియందు వ్రాయబడిన ప్రతివిషయము సరిగా తెలియును.

వెల రు 0—8—0.

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణబుక్ డిపో, రాజమండ్రి.

జ్యోతిషవిద్యాప్రకాశిక.

గ్రంథకర్త:—అకెళ్ల వెంకటశాస్త్రిగారు.

1. సంజ్ఞాధ్యాయము 100 పేజీలు. వెల రు 1—0—0

నక్షత్రములు, గ్రహములు, రాసులు వీటి స్వభావములు వీని యుపయోగములు మొదలగునవి.

2. గణితాధ్యాయము 112 పేజీలు. వెల రు 1—0—0

జననకాల ఘడియలనుబట్టి జన్మలగ్నమును స్థిరపరచుట, ఆరూఢచక్రము, గ్రహస్ఫుటము మొదలగు యావద్గణిత విషయములు యిందు విమర్శింపబడినవి.

3. భావఫలాధ్యాయము 400 పేజీలు. వెల రు 3—0—0

ద్వాదశభావఫలములు అనగా వానియొక్క సంజ్ఞలును జాతకునియొక్క రూపలక్షణములు, ఆయుర్భాగ్యములు వివరముగా దారాపుత్రాది విషయములు, పితృవిషయము జాతకునియొక్క ఉద్యోగము, జీవనము, ధనలాభము, ధనవ్యయము మొదలగు ద్వాదశభావఫలములు విమర్శింపబడెను.

4. దశఫలాధ్యాయము 300 పేజీలు. వెల రు 2—0—0

ఏమహాదశలో యేయే ఫలితములు జరుగునో అవియును ప్రతిమహాదశకు అంతర్దశా ఫలములును, శాస్త్రప్రమాణములతో సులభముగా తెలుసుకొనువిధము వ్రాయబడెను.

గర్గసంహిత.

గ్రంథకర్త:—అకెళ్ల వెంకటశాస్త్రిగారు.

భావఫలాధ్యాయము.

ఈగ్రంథము ప్రత్యేకము జననకాలఘడియలు లేనివారికిని జన్మలగ్నమేది యయినది తెలియక సందేహపడువారికిని మిక్కిలి ఉపయోగించును. యిందు 80 శ్లోకములు తెలుగున తాత్పర్యముతో వ్రాయబడెను. వెల రు 0—4—0

వలయువారు:—

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీసత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

నవలలు—పరిశోధకనవలలు

	రు. అ.		రు. అ.
పంజాబుమెయిలు	0-12	విషహృదయం	1- 0
సీతేహా	0-12	టోపీవాను కామిక్	0- 6
చదువుకొన్న భార్య (Educated wife)	0-12	వలపులరాణి	0-12
శక్తికుమారి	0-12	దొంగలనాయకుడు	0-12
అయిదులక్షలరూపాయలు	0-12	అర్థరాత్రపువింత 3 హత్యలు	0-12
అల్లూరి సీతారామరాజుచరిత్ర	0- 6	లోకాభిరామాయణం కామిక్	0- 6
రమాసుందరి 1, 2 భా॥	1- 8	పరిశోధన	0-12
హాతింతాయి	0-12	మోహపిశాచము 1వ భా॥	0-12
		2 వ భా॥	0-12

కథలు—చరిత్రలు

శ్రీసాధకవిచరిత్ర	0-12	మహాపతివ్రతలకథలు	1- 0
భోజకాళిదాసు కథలు	0-12	చంద్రెండురాజుల కథలు అను శ్రీకృష్ణబోధామృతం	0-12
భట్టివిక్రమార్కుల కథలు 52	1- 0	శుకసప్తతికథలు	0- 8
గులోబకావళి కథలు	0-12	మదనకామరాజుకథలు	0- 8
తెనాలిరామకృష్ణకవిచరిత్ర	0-12		

శృంగారగ్రంథములు

పడకటింటిముచ్చట్లు	0-12	మన్మథసామ్రాజ్య అను కళాశాస్త్రరహస్యములు	0-1
సతీపురుషరహస్యములు	1- 0	అంతఃపురరహస్యాలు	0-1
శృంగారపద్యములు		మోహాలేఖలు అనులౌలెటర్సు	0-1
లౌలెటర్సుకు ఉపయోగము	0- 4		

టీకాశతకములు

బాలరామాయణం టీక.	0-12	సుమతీశతకం టీక	0-
భాస్కరశతకం ,,	0- 4	నరసింహశతకం ,,	0-
కుమారీశతకం ,,	0- 2	కృష్ణశతకం ,,	0-
వేమనశతకం ,,	0- 3	దాశరథీశతకం ,,	0-
గజేంద్రమోక్షం ,,	0- 6	రుక్మిణీకళ్యాణం ,,	0-
కాళహస్తీశ్వరశతకం,,	0- 6	శివానందలహరి ,,	0-

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణబుక్ డిపో, రాజమండ్రి.

13115